నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
గురువారం 11 డిసెంబర్ 2025
పేజీలు 12




## రెవెన్యూ భూసమస్యల రీసర్వే అంశాలపై సమీక్షా

**జిల్లా, డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం**
**నిర్వహించి దిశా నిర్ధేశం చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని డివిజనల్, మండలస్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్‌రఘువాన్షీ, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్‌హాలులో జిల్లాలోని. డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, భూసమస్యలపై సంబంధిత అధికారులతో పిఎమ్‌ఎవై హౌసింగ్‌లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్ణిషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ఓఆర్ - వెబ్ ల్యాండ్, మాటేషన్ ఐవిఆర్ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్షనిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, పిఎంఎవై హౌసింగ్‌లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ రీసర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్ణిషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ఓఆర్ - వెబ్ ల్యాండ్‌లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర్ణయించిన కాలంలోపల

మిగతా 2లో

# నిర్మాణ నిబంధనలకు 'మంగళం'






- అనధికారిక కట్టడాలతో చచ్చినా చర్యలు తీసుకోని అధికారులు
- డీకేటి భూముల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- తిరుమలానగర్ పంచాయతీలోనూ అదే అక్రమాల బావుటా
- తనకు సంబంధం లేదన్న తిరుపతిరూరల్ ఎంపీడీఓ
- అక్రమనిర్మాణాలు మామూలేనంటున్న పంచాయతీ కార్యదర్శులు

**తిరుమల రూరల్, మేజర్‌న్యూస్:** ఆ వెంకన్న సాక్షిగా తిరుపతి మంగళం తిరుమల రూరల్‌లో ఎటు చూసినా తెప్పలు తెప్పలుగా అనధికారిక నిర్మాణాలు పలువురికి కాసుల పంట కురిపిస్తున్నాయి. తమకు సంబంధం లేదంటూ అటు ఎంపీడీఓ ఇటు పంచాయతీ కార్యదర్శులు ఒకరిపై ఒకరు దాటవేత ధోరణి అవలంబిస్తూనే ఎవరికివారు అందిన కాడికి దోచుకుంటున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మచ్చుకు కొన్ని ఉదాహరణకు తీసుకుంటే.. మంగళం పంచాయతీలో డీకేటి భూములలో అనధికారిక నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఇదే పంచాయతీలో గతంలో తుడా అనుమతులు ఒకలాతీసుకొని నిర్మాణాలు మరోలా అదనంగా నిర్మించారు. డికెటి భూములలో అక్రమ బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్న చర్యలు తీసుకునే అధికారులు కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. ఓబిల్డింగ్ నిర్మాణ పనుల్లో అదనపు నిర్మాణాలు 6అంతస్తులు నిర్మిస్తూ ఓ ముగ్గురు

మిగతా 2లో

## వ్యవసాయ కళాశాలకు బాంబు బెదిరింపులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ వ్యవసాయ కళాశాలకు బాంబు బెదిరింపులు కలకలం రేపింది. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ అధికారులకు ఈమెయిల్ వచ్చినట్లు సమాచారం. దీంతో అపరిమతమైన కళాశాల అధికారులు తిరుపతి రూరల్ పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. పోలీసుల అక్రమతమై క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీములతో కళాశాల పరిసర ప్రాంతాలు జల్లేడు పట్టారు. ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో వర్సిటీ అధికారులు, పోలీసు అధికారులు ఊపిరిపించుకున్నారు.




## తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు

**ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ మహేష్ యాదవ్**
**గంగమ్మ ఆలయ దర్శనానికి సీఎంకు ఆహ్వానం**

8లో



## దీర్ఘకాలిక పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చి వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్ల తదితర అంశాలపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా వార్డుల పరిధిలో పన్నుల వసూళ్లపై అధికారులు వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు వార్డుల్లో దీర్ఘకాలింగా ఉన్న పెండింగ్లో ఉన్న వాటిని గుర్తించి రెడ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అప్పటికి స్పందించని వారి కొళాయి, డ్రైనేజీ కనెక్షన్లు కట్



మిగతా 2లో

## ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి నుంచి నడపాలి

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్**

8లో




## వైభవంగా ఏడు గంగమ్మలు జాతర

**కమనీయం. భక్తులు సంతోషం... చక్కటి ఏర్పాట్లు. వివిధ రూపాల్లో అమ్మవార్లు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి ఏడాది పట్టణంలో వైభవంగా నిర్వహించే ఏడు గంగమ్మల జాతర కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సభ్యులు వైభవంగా జాతర నిర్వహించారు. బుధవారం ఉదయం వారి వారి స్థానాల్లో ఏడు గంటలకు విచ్చేయగా, పూర్ణ కుంభం, కర్పూర హారతులతో ఏరియా ప్రాంత ప్రజలు స్వాగతం పలుకుతూ అమ్మవారికి అంబళ్ళతో ఘన స్వాగతం పలికారు.

8లో





## దీర్ఘకాలిక పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తమ వార్డుల పరిధిలో అన్ని తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల బకాయిలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో పాటు అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అందరూ సక్రమంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. పన్నులు వసూళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వివిధ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రోజా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**నగరి, మేజర్‌న్యూస్:** పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కోటి సంతకాల నియోజకవర్గ కార్యక్రమంలో భాగంగా 10-12-2025 తేదీన, నియోజకవర్గంలోని పార్టీ లో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో



సంతకాలు చేసిన పత్రాలను, మధ్యాహ్నం 2:00 గంటలకు నగరి పార్టీ కార్యాలయం నుండి తిరుపతి పార్టీ కార్యాలయానికి మాజీమంత్రి ఆర్‌కె.రోజా ఆధ్వర్యంలో నగరి నుండి తిరుపతికి బైక్ ర్యాలీతో వెళ్లారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులందరూ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్‌చే 108 సిబ్బందికి రెయిన్ కోట్‌లు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని రోటరీ క్లబ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో 108 సిబ్బందికి రైన్ కోట్లు అందించారు.




బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ 108సిబ్బంది వర్షాకాలంలో, చలికాలంలోనూ ప్రాణాలకు తెగించి, అనేక ఇబ్బందులు పడుతూ పేదవారికి సేవ చేస్తూ ఉంటారు. సేవను గుర్తించి ఈ చిన్న సహాయాన్ని రోటరీక్లబ్ సభ్యుల ద్వారా రెయిన్ కోట్‌లను అందజేస్తున్నామని తెలిపారు. 108 సిబ్బంది కరోనా అత్యవసర సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో సిలిండర్‌లను అందించి రోగుల ప్రాణాలను కాపాడారని తెలిపారు. ముఖ్యంగా 108 సంస్థలో గత 18 సంవత్సరాల నుండి ఈఎంటిగా పనిచేస్తున్న కలగంద సునీల్ సేవలు అమోఘమని కొనియాడారు. మునిగిరేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో రోటరీ క్లబ్ ద్వారా 5 ఆక్సిజన్ సిలిండర్లను, నిత్యవసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. 108 సిబ్బంది మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా మాకు అందించిన రైన్ కోట్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మాకు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు రెడ్డి, కార్యదర్శి మల్లు విజయ్ కుమార్ రెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, దశరథరామిరెడ్డి, మునిగిరీష్, రోటరీ క్లబ్ సభ్యులు,108 అంబులెన్స్ సిబ్బంది రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్, 108 సూపవైజర్ చిన్నామునెయ్య. సునీల్, పైలెట్లు, ఇఎమ్‌టిలు పాల్గొన్నారు.

## పాచికాలవ గంగమ్మ జాతరలో టిడిపి నేతలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమలలోని పాచికాలవ గంగమ్మ జాతరలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం నేతృత్వంలో పాల్గొని అమ్మ వారికి మ్రొక్కులు తీర్చుకున్నారు. జాతరలో అమ్మవారికి మొక్కులు తీర్చుకొని అనంతరం నిర్వాహకులు తీర్థప్రసాదాలను నాయకులకు అందజేశారు.



నాయకులను ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు శాలువలతో ఘనంగా సత్కరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుల్లెట్ రమ సత్కరించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి,బుల్లెట్ రమణ, పుష్పావతి యాదవ్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నేత బిజె కృష్ణ యాదవ్, మొదిలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెరుమాళ్ మధు, తిరుమల టిడిపి అధ్యక్షులు సుద్దాల రాజు యాదవ్, శరత్‌లు ఉన్నారు.

## నారా సుహాసిని మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీప బంధువు నారా సుహాసిని అనారోగ్యంతో మృతి చెందారు. చంద్రగిరి మండలం నారావారిపల్లి గ్రామానికి చెందిన నారా ప్రశాంత్ తల్లి నారా సుహాసిని మృతి చెందిన విషయం స్థానిక నాయకులు



ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో కలిసి ఆమె పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మాణ నిబంధనలకు "మంగళం"

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదవశాత్తు మరణించారు కూడా. తిరుమల నగర్ పంచాయతీలోని బొమ్మల కోటర్స్‌లో సర్వేనెంబర్ 228/1 డీకేటి ఎటువంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల బిల్డింగ్‌లు నిర్మిస్తున్నారు. ఈ భవనానికి సంబంధించిన ఎవరిని టచ్ చేసిన ఆ పంచాయతీ కార్యదర్శి పేరు చెబుతూ ఉండటం విశేషం. అదేవిధంగా కోళ్ల ఫారం బొమ్మల కోటర్స్ సర్వేనెంబర్ 229 డికేటిలో ఒక వ్యక్తి నిర్మించిన నాలుగు అంతస్తుల నిర్మాణ పనులకు పెయింటింగ్ చేస్తుండగా కరెంటు షాక్ తగిలి పెయింటర్ మృతి చెందాడు. అయినా సంబంధిత పంచాయతి అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీలలో ఇష్టం వచ్చినట్లుగా బిల్డింగ్ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ పలువురు అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులను కూడా పెడుతున్నారని తెలుస్తుంది. అందుకు సంబంధించిన వివరాలు ఏఏ అధికారి ఏ స్థాయిలో ఈ అనధికారిక కట్టడాలనుండి వెనకేసుకుంటున్నాడు అన్న వివరాలను మేజర్‌న్యూస్ మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.



## రెవెన్యూ భూసమస్యల రీసర్వే అంశాలపై సమీక్షా

(మొదటిపేజీ తరువాయి)

డివిజన్‌స్థాయిలో పరిస్కారం అయ్యే సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను కోరి అర్జీలను సమర్పించువారికి సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలను అందేలా చూడాలన్నారు. రెవిన్యూ, భూసమస్యలు, ఇతరత్రా పనులపై కార్యాలయాలకు వచ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. వారి సమస్యలను సవదానంగా వింటూ సమస్యలను గడువు లోగా పరిస్కారం చేస్తామనె భరోసా కల్పించాలన్నారు. అప్పుడే వారికి మనపై ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. డివిజనల్, మండల స్థాయిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అలాగే తహసీల్దార్లు, సర్వేయర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి,రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్‌డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం అన్న క్యాంటీన్లు - ఎమ్మెల్యే




**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లు పేద ప్రజలకు వరమని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మద్యాహ్నం పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణానికి నిత్యం వందలాది మంది ఉపాధి కోసం వస్తుంటారని తెలిపారు. ఇలాంటి వారు హొటళ్లలో భోజనం చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఇలాంటి వారి వెసులుబాటును దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లను తొలగించి పేదలను ఇబ్బందులకు గురి చేశారని అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి పేదలకు వెసులుబాటు కల్పించామన్నారు. ఉపాధి కోసం వచ్చే పేదలతోపాటు నిత్యం కార్యాలయాలు, ఇతర అవసరాల నిమిత్తం వచ్చే యువతకు ఈ క్యాంటీన్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ ందర్భంగా అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా భోజనం వడ్డించి వారితో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలుగేదశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, గుండాల లీలావతి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లురాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పిల్లెళ్ల శ్రీనివాసులు, గుండాల ఓంప్రకాష్ యాదవ్, కరుణాకర్‌రెడ్డి, అబ్దుల్ రహీమ్, ఇజ్రాయేల్‌కుమార్, మట్టం శ్రావణి, పచ్చా వెంకటేశ్వర్లునాయుడు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న ఢిల్లీలో మహాధర్నా, పార్లమెంట్ ముట్టడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లును శీతాకల సమావేశాలలోనే పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టాలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15,16వ తేదీల్లో చేపట్టే ఢిల్లీలో మహాధర్నా, పార్లమెంట్ ముట్టడి పోరాటాన్ని ఓబీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం ఓ ప్రైవేట్ హొటల్లో బీసీ సంఘం ప్రతినిధులతో కలిసి వారు హలో బీసీ- ఛలో ఢిల్లీ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకబడిన ఓబీసీల రిజర్వేషన్ల సాధనకు పోరాటాలు చేపడుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీం కోర్టు పరిమితి అసంబద్ధమైందని, దాన్ని అధికమించేందుకు పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఎవరు అడగకపోయినా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరిట అగ్రవర్ణ పేదల కంటూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించేందుకు 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ 48 గంటల్లోనే పార్లమెంట్ చట్టం చేసిందన్నారు. అలాంటప్పుడు అనేక దశాబ్దాలుగా పోరాడుతున్న ఓబీసీ రిజర్వేషన్లను కూడా అవసరం మేరకు రాజ్యాంగ సవరణలు చేసి, జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈనెల 15న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నాతో పాటు పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 16న ఓబీసీలకు రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్ చట్టసవరణ చేసి ఓబీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలతో పాటు పార్లమెంట్ సభ్యులకు విజ్ఞాన పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్కే యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోకయ్య, జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి, ఉపాధ్యక్షుడు మధుఆచారి, నాగేంద్ర, వాసు గౌడ్, తిరుమలేష్, మహేష్, శ్రీనివాసులు, లింగమూర్తి, బీసీ నేతలు పాల్గొన్నారు.



## గూడూరును నెల్లూరులో కలపాలని టిఎంఆర్ విద్యార్థుల ర్యాలీ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గూడూరును నెల్లూరులో కలపాలని చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టిఎంఆర్ విద్యాసంస్థల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. గూడూరును విడగొట్టొద్దని నెల్లూరులో కలపాలని, తిరుపతి వద్దు నెల్లూరే ముద్దని, కలుద్దాం కలుద్దాం నెల్లూరులోనే కలుద్దామని, విడగొట్టొద్దు గూడూరును విడగొట్టొద్దని ప్లకార్డులు చేతపూని కొత్తగుంటలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తగుంట కూడలిలో మానవహారం నిర్వహించి, గూడూరును నెల్లూరులో కలపాల్సిన ఆవశ్యకతపై నినదించారు. నెల్లూరుతో సుదీర్ఘకాలం గూడూరుకు ఉన్న అనుబంధం, అనుకూలం, ఆవశ్యకత, జీవన విధానం తదితర అంశాల గుర్తెరిగి గూడూరును నెల్లూరులో కలపాలని టిఎంఆర్ కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి ఇల్లు స్వదేశీయతకు చిహ్నంగా ఉండాలి:భాజపా

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఇల్లు స్వదేశీయతకు చిహ్నంగా ఉండాలన్న ప్రధానమంత్రి మోడీ ఆశయాలకుఅనుగుణంగా ఆత్మనిర్భర భారత్ విధానాన్ని అందరూ అనుసరించాలని భాజపా తిరుపతి జిల్లా యువమోర్చా మాజీ కార్యదర్శి, ఆత్మనిర్భర భారత్ చిట్టమూరు మండల సహ కన్వీనర్ అంజూరు అంకయ్య ఆచారి కోరారు. బుధవారం మండలంలోని అరవపాలెంలో భాజపా మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులుతో కలిసి ఇంటింటికి ఆత్మనిర్భర భారత్ కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణయించుకున్న వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ఆత్మనిర్భర భారత్ విధానాన్ని అనుసరించి, ఇంటింటా స్వదేశీ వస్తువుల వాడకాన్ని పెంచాలన్నారు. ప్రతి ఇల్లు స్వదేశీయతకు చిహ్నంగా మారాలంటే ఎంత చిన్న వస్తువు అయినా మేకింగ్ ఇండియా లేదా మేడిన్ ఇండియాగా మారాలని ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు కూడా ప్రకటనలో పేర్కొన్నారు.



## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వాకాడులోని బుధవారం భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓలు ఆనంద్, నసీం అలీ, ప్రధానోపాధ్యాయులు పాల్గొని దివ్యాంగుల పిల్లలకు బహుమతులు అందజే శారు. కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పరికరాల ద్వారా దివ్యాంగుల పిల్లలకు అవగాహన కల్పిస్తూ, పలు యంత్రాల ద్వారా వికలాంగుల పిల్లలకు దిశ నిర్దేశం కల్పిస్తున్నామన్నారు. ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతల సహకా రంతో పిల్లలకు మెరుగైన విద్యుత్‌తో పాటు, అనేక యంత్రాల పరికరాల ద్వారా అర్థం చేసుకున్నట్లు విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు.



## తీర్థం గ్రామంలో కాలువల శుభ్రతకు పెద్దపీట

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** తీర్థం గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మెయిన్ రోడ్డుతోపాటు గ్రామ పురవీథులలోని డ్రైనేజ్ కాలువలు చెత్తతో నిండి, మురుగు నీరు ఇళ్లలోకి పొంగి పొర్లుతున్న పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజలు ఎదుర్కొంటు న్న ఇబ్బందులను గుర్తించిన స్థానిక టిడిపి నాయకులు వెంటనే ముందడుగువేసి శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, అలాగే టిడిపి నాయకుల సమన్వయంతో అదనంగా కూలీ లను పెట్టుకొని డ్రైనేజ్ కాలువల మొత్తాన్ని క్లీన్ చేశారు. మొత్తం గ్రామంలో పరిశుభ్రత పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో స్థానికు లు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు టిడిపి నాయ కులు, గ్రామ పెద్దలు పాల్గొని శ్రమదానం చేశారు.



## బాస్ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడికి డాక్టరేట్

**గూడూరు మేజర్‌న్యూస్:** సామాజిక సేవారంగంలో వెనకబడిన జాతులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి రెండుదశాబ్దాలుగా కృషిచేస్తున్న బాస్‌స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడికి డాక్టర్‌రేట్ ప్రధానం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల యన్జీఓలసంఘం కమిటి సలహా దారులుగా ఉంటూ తగు సూచనలు అందజేసి ఆర్థికంగా వెనుక బడిన జాతులవారికి సహకారమందిస్తూ సమాజశ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వారి పట్టుదల నిరంతర కృషి గుర్తించిన విశాఖపట్టణానికి చెందిన ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్, ఆర్ట్స్ సైన్స్ విశ్వవిద్యాలయం యన్జీఓల సంఘం కమిటి సంయుక్తంగా సామాజికసేవా విభాగంలో డాక్టరేట్‌అవార్డును డా.బి.హెచ్ సుమిత్రానందన్ సమాచారహక్కు సంఘం, ఆంధ్రప్రదేశ్ ద్వారా అందజేశారు. పై కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా విచ్చేసిన బిజెపి మహిళామోర్చ ఆంధ్రరాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు డా.సోమ వెంకటలక్ష్మి డా.ఆలూరి విల్సన్ డా.ఇందిరాప్రియదర్శిని డా.ప్రసన్నలిప్సిక డా.అంజనీకుమారి పాల్గొని అవార్డుగ్రహీతలకు అభినందనలు తెలియజేసారు.



## అటల్ - మోదీ సుపరిపాలన సభను జయప్రదం చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించనున్న అటల్ -మోడీ సుపరి పాలన సందేశ్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని గూడూరు అర్బన్ మండల బిజెపి ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం గూడూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో అర్బన్ మండల పార్టీ కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'అటల్ సందేశ్ – మోదీ సుపరిపాలన' పేరుతో ఎన్డీయే కూటమి శ్రీకారం చుట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఈ నెల 14 తేదీన తిరుపతికి రానుందని ఆ సభకు గూడూరు అర్బన్ మండలం నుండి విరివిగా పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ కమిటీ సభ్యులు కార్యకర్తలు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ నెల 11 తేదీన ప్రారంభమయ్యే ఈ బస్సు యాత్ర ఈ నెల 25 తేది వాజ్ పేయి జయంతి రోజున అమరావతిలో జరిగే భారీ సభతో యాత్ర ముగుస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వాజ్ పేయి విగ్రహాలను ఆవిష్కరించనున్నారని చెప్పారు. ఈ క్రమంలో తిరుపతిలోని మర్రిగుంట సర్కిల్ రేణిగుంట నేషనల్ హైవే వద్ద 14 తేది ఆదివారం మధ్యాహ్నం విగ్రహావిష్కరణ, భారీ బహిరంగ సభజరుగుతుందనిఈ కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా నాయకురాలు బిందురెడ్డి, అర్బన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ గౌడ్, రవీంద్ర, ఓబీసీ మోర్చా నాయకులు కటికల సురేష్, ఎస్సీ సెల్ నాయకులు ఇంద్ర వర్ధన్ పాల్గొన్నారు.



## ప్రశాంతంగా మొదటిరోజు టెట్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్, శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలోని 9 పరీక్షా కేంద్రాలల్లో ఉదయం సెషన్లో 714 మంది హాజరు కావాల్సి ఉండగా 659మంది హాజరయ్యారు. 55 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్ టెట్ పరీక్షలకు 297 మంది హాజరు కాల్సి ఉండగా 280 మంది మాత్రమే హాజరయ్యారు. ఇందులో 37మంది గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాలల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరును పక్కాగా చేపట్టామని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలల్లో త్రాగునీటితో పాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని తెలియజేశారు.



## హౌసింగ్ పీడీ సుడిగాలి పర్యటన



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో జాతీయ ప్రధానమంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకంలో మంజూరైన గృహాలను అందులో పెన్నింగ్‌లో ఉన్న గ్రహాలను పరిశీలించేందుకు హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి అన్నం శ్రీనివాస్‌రావు, బుధవారం మండలంలోని దామా నెల్లూరు సచివాలయం పరిధిలో దామా నెల్లూరు, మతకా మూడి పంచాయితీలలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం పీడీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జాతీయ ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకంలో 1847 గృహాలకు మంజూరు కావడం జరిగిందని అందులో 547 గుహాలకు సంబంధించి రీ సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ పథకంలో ఏలాంటి అవక తవకలు జరుగకుండ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.



## వరద బాధితులకు రాజనేని ఆపన్న హస్తం

**గూడూరు, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ కారణంగా వరద నీటిలో చిక్కుకున్న తిప్పగుంటపాళెం గ్రామస్తులకు రాజనేని చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం అందించింది. బుధవారం తిప్పగుంటపాళెం గ్రామంలో వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న గ్రామంలోని నిరుపేదలకు నిత్యావసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేశారు. రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇటీవల వరదలకు ఇబ్బందులు ఎదుర్కొన్న తిప్పగుంటపాలెం హరిజనవాడకు 65 కుటుంబాలకు పలసరుకులు కూరగాయలు ట్రస్ట్ కార్యదర్శి రామానాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వర్ రెడ్డి పగడాల శ్రీనివాసులు రెడ్డి కొత్తపల్లి సురేందర్‌రెడ్డి మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు యల్లంటి ప్రభాకర్ రెడ్డి ట్రస్ట్ సభ్యుడు బాబు పాల్గొన్నారు.

## హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని వీసీ టాటా నర్సింగరావు పేర్కొన్నారు. ఎస్వీయూ మానవ హక్కులు, సామాజిక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో 77వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం బుధవారం సెనేట్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ మానవ హక్కులపై పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మానవ హక్కుల విద్య ప్రాధాన్యత ప్రతి వ్యక్తి తెలుసుకుంటే ఉల్లంఘనకు అవకాశం ఉండదని తెలిపారు. లింగ వివక్షత లేకుండా సమసమాజ స్థాపనలో మానవ హక్కులు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే సుధారాణి, విశ్వం స్కూల్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఎం రవిబాబు, డాక్టర్ ఎం శ్రీధర్, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ కోదండరామిరెడ్డి, లాయర్ రాజ్ కుమార్, పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# భవనం పై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**- అగరాల నారాయణ కళాశాలలో ఘటన**
**- మహిదర్ రెడ్డికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం అగరాల సమీపంలో నారాయణ కళాశాల (పోర్టు కృష్ణ)లో భవనం పై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే బయట తిండి తినేందుకు పైపు పట్టుకొని కిందికి దిగుతూ కాలుజారి కింద పడ్డాడని కళాశాల సిబ్బంది తెలుపుతున్నారు. దీంతో విద్యార్థి మహీధర్ రెడ్డి కి తీవ్ర గాయాలు కాగా సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికీ మహిధర్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. విద్యార్థులు, పోలీసులు, స్థానికులు వివరాల్లోకి వెళ్ళగా అన్నమయ్య జిల్లా కలికిరికి మండలం నగిరిపల్లికి చెందిన మహిధర్ రెడ్డి చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న నారాయణ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి గురువారం వేకువజామున ఓటున్నర గంటలకు భవనం పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో మహిధర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. తోటి విద్యార్థులు, సిబ్బంది హుటాహుటిన ప్రథమ చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం సిబ్బంది తిరుపతి రూయా తరలించగా, కుటుంబ సభ్యులు బంధువులు విద్యార్థిని అత్యుత్తమ మెరుగైన వైద్యం కోసం తిరుపతి అమరన్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు స్థానికులు నారాయణ కళాశాలలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం, చదవాలని అర్ధరాత్రి వరకు టార్చర్ పెట్టుతుండడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. దీనిపై నారాయణ కళాశాల సిబ్బంది మాత్రం అర్ధరాత్రి బయట దాబాలలో భోంచేసేందుకే పైపు పట్టుకొని కిందుకు దిగుతుండగా కాలుజారి కిందపడి గాయాలయ్యాయని తెలుపుతున్నారు. ఆరుగురు విద్యార్థులు డాబాలో భోంచేసేందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని మొదటగా మహిధర్ రెడ్డి పైపు పట్టుకుని కిందికి దిగుతుండగా కింద పడడారని, సిబ్బంది అప్రమత్తమై మిగిలిన వారిని కిందకు దిగకుండా కాపాడారని తెలుపుతున్నారు. అర్ధరాత్రి పూట డాబాలు చంద్రగిరి చంద్రగిరి పరిసర ప్రాంతాలలో ఎక్కడ ఉండని, ఇంకా భోజనం కోసం బయటకు ఎలా వెలుతారని స్థానికులు ప్రశ్నించారు. గాయపడ్డ విద్యార్థి మహిధర్ రెడ్డి ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నారని, పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసీఈలో చికిత్స నిర్వహిస్తున్నామని డాక్టర్లు వెల్లడించారు.





## మహిళ వసతి గృహం సమీపంలో కొండ చిలువ

**– భయబ్రాతులకు గురవుతున్న విద్యార్థులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూలో కొండ చిలువల సంచారంతో విద్యార్థులు భయబ్రాతులకు గురౌతున్నారు. మంగళవారం అర్ధరాత్రి వర్సిటీలోని మహిళా వసతి గృహం సమీపంలో రోడ్డుపై కొండ చిలువ హల్ చల్ చేసింది. దీంతో విద్యార్థినులు భయభ్రాంతులకు గురయ్యారు. కొండ చిలువ సంచరిస్తున్న దృశ్యాలను సెలోన్లో రికార్డు చేసి అధికారులకు ఫిర్యాదు చేశారు. వర్సిటీలో ఇప్పటికే చిరుత సంచారంతో భయబ్రాంతులతో వణికిపోతున్న విద్యార్థులకు కొండచిలువ సంచారం మరింత భయపెడుతోంది. రాత్రి సమయాల్లో విద్యార్థులు వసతి గృహాల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, చిత్తూరు నియోజకవర్గంలో 62,500 సంతకాలను సేకరించినట్లు నియోజకవర్గ ఇన్చార్జి ఎంసీ విజయానంద రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వైకాపా కార్యాలయం నుండి పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి, సేకరించిన సంతకాల పత్రాలను అధిష్టానానికి పంపించారు. ఈ సందర్భంగా విలేకరులతో విజయానంద రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అసంపూర్ణంగా ఉన్న కొన్ని కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రయత్నించడం "అత్యంత దుర్మార్గం" అని విమర్శించారు. ఇలా చేస్తే పేద విద్యార్థులకు మెడిసిన్ విద్య "చాలా దూరమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, జ్ఞాన జగదీష్, విజయసింహారెడ్డి, గాయత్రీ దేవి, హరని రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలమనేరు మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

**– సీఎం, మంత్రిని కలసి విన్నవించిన ఏఎంసి చైర్మన్ రాజన్న**



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించాలని స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సూచన మేరకు ఏఎంసి చైర్మన్ రాజన్న ముఖ్యమంత్రి చంద్రబాబును, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడును మంగళవారం సాయంత్రం కలసి విన్నవించారు. పలమనేరులో ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేసి సహకరించాలని విజయవాడలో వారిని కలసి కోరారు. ఇక్కడి మార్కెట్ లో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండడం కారణంగా స్థానిక రైతులు అధిక శాతం తమ వ్యవసాయ ఉత్పత్తులను కర్ణాటక మార్కెట్ కు తరలిస్తున్నారని వివరించారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ఏర్పాటుతో చెన్నై - బెంగుళూరు నగరాలకు రైతులు తమ పంటలను ఎగుమతి చేసుకొనే వెసులుబాటు ఉంటుందని, దీంతో స్థానిక రైతులకు గిట్టుబాటు ధర పొందెందుకు అవకాశం ఉంటుందన్నారు. మరోవైపు కుప్పం - క్రిష్ణగిరి రహదారి విస్తరణ త్వరలో ఏర్పాటు కానుండడంతో పాటు రామకుప్పం మండలంలో రానున్న కార్గో విమాన సేవలతో ఇక్కడి వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు తరలించుకోవడానికి వీలుంటుందని తెలియజేశారు. కాబట్టి పలమనేరు మార్కెట్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విన్నవించారు. దీనిపై ముఖ్యమంత్రితో పాటు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రాజన్న పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి

**– కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన వైసీపీ ఎంపీల బృందం**

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యల పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ పేరుతో భారీ ర్యాలీలు, ఉద్యమాలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ భేటీలో వైసీపీ పార్లమెంటరీ పార్టీ లీడర్ వైవి. సుబ్బా రెడ్డి, వైసీపీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ మిథున్ రెడ్డి, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ పిల్లి సుభాష్ చంద్ర బోస్, రాజ్యసభ ఎంపీలు మేడా రఘునాథ రెడ్డి, అయోధ్య రామి రెడ్డి, గొల్ల బాబు రావు, లోక్ సభ ఎంపీలు మద్దిల గురుమూర్తి, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు టిడిపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనివల్ల పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్య అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీల భూములను తక్కువ ధరలకు ప్రైవేటు సంస్థలకు లీజ్ ఇవ్వాలనే ఆలోచనలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని, ఇదే సమయంలో ప్రభుత్వ వైద్య సేవలలో నాణ్యత లోపించి, సామాన్య ప్రజలకు వైద్యం దూరమవుతుందని వారు పేర్కొన్నారు.



# టీటీడీకి రెండు కార్లు విరాళం

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన లోటస్ ఎలక్ట్రిక్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేరుతో అర్జున్ కొల్లికొండ అనే భక్తుడు బుధవారం టీటీడీకి రూ.10 లక్షల విలువైన సిట్రాయెన్ (ఈసీ3) ఎలక్ట్రిక్ కారును విరాళంగా అందించింది. అదేవిధంగా చెన్నైకు చెందిన శరవనన్ కరుణాకరన్ అనే భక్తుడు రూ.9 లక్షలు విలువైన సిట్రాయెన్ (బసాల్ట్ ఎక్స్ ప్లస్ యంటీ) కారును విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయం ముందు కార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామకృష్ణకు తాళాలు అందించారు.





# కుప్పంలో వ్యాపారులకు ఫేక్ కాల్స్ మోసపోకండి

**– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్సులకు సంబంధించి గూగుల్ పే, ఫోన్ పే ద్వారా చెల్లింపులు చేయాలని వస్తున్న ఫోన్ కాల్స్ ఫేక్ అని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. వ్యాపారులు ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.ఆన్లైన్ పేమెంట్ చేయమని మున్సిపల్ సిబ్బంది ఎవరూ ఫోన్ కాల్స్ చేయడం లేదన్నారు. ట్రేడ్ లైసెన్స్ చెల్లింపులకు వ్యాపారులు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహక పంట సాగులపై రైతులకు అవగాహన కల్పించండి

పెనుమూరు మేజర్ న్యూస్: రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు అవుతున్న పనులకు కూలీల సంఖ్య పెంచాలన్నారు. ఉపాధి హామీ ఏపీ డి ధనలక్ష్మి మాట్లాడుతూ డ్వామా ద్వారా తోటల పెంపకం, వాటిని కాపాడటానికి డబ్బులు ఇస్తోంది. ఇటీవల కాలంలో రైతులు మునగ సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. రైతులు వారి పొలం భూమి పాస్ బుక్ జీరాక్స్, 1దీ, ఉపాధి హామీ జాబ్ కార్డు జీరాక్ తీసుకోని మండల ఉపాధి హామీ కార్యాలయం లేదా ఎంపీడీవో లేదా గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌కి అందజేస్తే ఈ ప్రక్రియ మొత్తం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీ ఓ గుణశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ 19 రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం ఆధ్వర్యంలో బుధవారం నగర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా నేటి సమాజంలో పిల్లల భద్రత కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి రక్షణ, ప్రాథమిక హక్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ నారీసెల్ డైరెక్టర్ ఝాన్సీ, విస్డం పవర్ క్లబ్ సాగరిక, ఇంపాక్ట్ స్పార్క్ క్లబ్ ప్రెసిడెంట్ సునీల్ నాయక్, ఇంపాక్ట్ విస్డం పవర్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పుష్పలత, వివిధ పాఠశాల లోని అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్వీ కమిషన్ శ్రీపతి బాబుకు సన్మానం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమితులైన డాక్టర్ శ్రీపతి బాబుకు యూనివర్సిటీ లోని యువజన విద్యార్థి సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సముచిత స్థానం కల్పిస్తారని, ఇందుకు సామాన్య కార్యకర్త అయిన తనను ఎస్సీ కమిషన్ సభ్యుడుగా నియమించడమే నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ సమస్యలు పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఎస్వీయూతో తనకున్న అనుబంధాన్ని తన చదువుకున్న మిత్రులు తనతో పాటు పనిచేసిన విద్యార్థి, ఉద్యోగులను కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబును తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, అధికార ప్రతినిధి రామ్మోహన్, ఎస్వీ యూనివర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, టీఎన్ఎస్ఎఫ్ ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు బి వెంకటేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఉద్యోగులు, ఆత్మీయ మిత్రులు విద్యార్థి సంఘ నేతలు గజమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.



# అభివృద్ధికి దిక్సూచిగా కూరపాటి శంకర్ రెడ్డి

**– తనదైన పంథాలో దూసుకెళ్తున్న శంకర్ రెడ్డి**
**– కువ్వాకొలి పంచాయితీ భవణ నిర్మాణానికి భూమి పూజ**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి, ఈ ప్రాంత అభివృద్ధి దిశగా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తనదై పంథాలో దూసుకెళు న్నారు.నియోజకవర్గ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్న శంకర్ రెడ్డి కి పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో అనతికాలంలోనే మంచి గుర్తింపు ఆదరణ లభించదని చెప్పవచ్చు.బుధవారం వరదయ్యపాళెం



మండలంలోని కువ్వాకొల్లి గ్రామంలో పంచాయితీ భవణ నిర్మాణానికి నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి శంకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన మేరకు నియోజకవర్గ అభివృద్ధికి రాజీ లేకుండా కృషి చేస్తామని పెర్కొన్నారు.ముఖ్యంగా బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులు నాణ్యత పెంపు, డిజైన్ నవీకరణ, మార్కెట్ విస్తరణ, పనిముట్ల మద్దతు

**– ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు ఆశీస్సులతో, మంత్రి లోకేష్ స్ఫూర్తితో నేతన్నల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చేనేత క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. 13 తేది చేనేత మంత్రి సవితచే నేతన్నలకు పనిముట్లు పంపిణీ జయప్రదం చేద్దాం అని తెలిపారు. చేనేతలు అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని శ్రీకాళహస్తి చేనేత క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సు లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, నేతన్నలకు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కమిషనర్ రేఖా రాణి యూనిట్ ఇంచార్జి సల్లా గోవిందు పుషగుచ్చము అందించి, శాలువాతో ఘన స్వాగతం పలికారు. చేనేత రంగం పునరుద్ధరణకు, ఆధునీకరణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు చేనేత కుటుంబాల్లో ఆశలు నింపుతున్నాయని, ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం, మంత్రి లోకేష్ సేవలు అద్భుతమైందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీనియర్ చేనేత నాయకులు కన్నా వెంకటేశ్వర్లు తను స్వయంగా నేసిన నాణ్యమైన చేనేత వస్త్రం తో ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. చేనేతలు స్థితిగతులను ఎమ్మెల్యే, సుధీర్ రెడ్డి కమిషనర్ లకు వివరించారు. 13 వతేది చేనేత మంత్రి సవితచే 192 మంది నేతన్నలకు పనిముట్లు అందజేయడం



జరుగుతుందని, నేతన్నలు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. చేనేత ఉత్పత్తులు నాణ్యత పెంపు, డిజైన్ నవీకరణ, మార్కెట్ విస్తరణ, పనిముట్ల మద్దతు వంటి కార్యక్రమాలకు ప్రభుత్వాలు చేస్తున్న సహకారం నేతన్నలకు కొత్త దిశ చూపుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చేనేత రంగం మరింత బలోపేతం కావాలంటే ఈ తరహా కార్యక్రమాలు గ్రామ స్థాయిలో కూడా విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగ వ్యాపారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు చెట్లకు తకుతున్నా పట్టించుకోని విద్యుత్ అధికారులు






**– అద మరిస్తే పిల్లల ప్రాణాలు గాల్లోకి**
**– ఎప్పుడు కూలుతుందో తెలియని విద్యుత్ స్తంభం**

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల యందు ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు అక్కడ ఉన్నవంటి చెట్ల కొమ్మలకు తాకుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ దాదాపు 150 మంది పిల్లలు చదువుకుంటున్నారు. చెట్లకు కరెంటు తీగలు తకడంవలన, కరెంటు షాక్ జరిగితే పిల్లల ప్రాణాలకే ప్రమాదాము. పాఠశాల మెయిన్ గేట్ అనుకొనే ఉన్న విధ్యుత్ స్తంభం కులడానికి సిద్ధంగా ఉంది.ఇకనైనా అధికారులు స్పందించి ఎటువంటి నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# గంగమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మల జాతర సందర్భంగా ఏడు గంగమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడు గంగమ్మల జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఏడు గంగమ్మల దయ, ఆశీస్సులు శ్రీకాళహస్తి ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, సిరాజ్ భాష, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్,శ్రీవారి సురేష్, పులి రామచంద్ర, అట్ల రమేష్, టైలర్డ్ శ్రీను, ముని కృష్ణారెడ్డి, పాలమంగళం రవి, పసల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు సేవలో ప్రముఖులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 7 గంగమ్మలు జాతర అంగరంగ వైభవంగా జరుగుతున్నది. ఏడు గంగమ్మలు జాతర సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖులు వివిధ పార్టీలు నేతలు, అన్ని వర్గాలు ప్రజలు, గంగమ్మలను దర్శించుకుని పునీతులయ్యారు. జిల్లా దళిత సంఘం నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాబు అగ్రహారం అమ్మవారి సేవలో పాల్గొన్న జిల్లా దళిత సంఘ నాయకులు



తొట్టంబేటి రాజా, ఆయనతోపాటు జిల్లా కమిటీ సభ్యులు, విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వారికి గంగమ్మ కమిటీ సభ్యులు అమ్మవారి హారతులు అనంతరం సత్కరించి అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు పవన్ కుమార్, నవీన్, చంద్రశేఖర్, గదం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్లకు వైద్య పరీక్షలు పూర్తి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత వర్సిటీలో ఇటీవల ఓ విద్యార్థినిపై జరిగిన లైంగిక వేధించి అధ్యాపకులను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఈ మేరకు బుధవారం అధ్యాపకులు లక్ష్మణ్ కుమార్, శేఖర్ రెడ్డిలకు వైద్య పరీక్షల నిమిత్తం రుయాసుపత్రికి తరలించి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వెస్ట్ పోలీసులు కోర్టులో హాజరు పరచినట్లు సమాచారం.

## హక్కులతో పాటు బాధ్యతలు గుర్తుతెరగాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో ప్రజలందరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తుతేరగాలని క్రైమ్ డిఎస్పి డాక్టర్ శ్యాంసుందర్ అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆధ్వర్యంలో బుధవారం న్యాయ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మానవ హక్కులు మహిళల హక్కులు హిల్లరి



క్లింటన్ చెప్పదాన్ని గుర్తుచేశారు. సోషల్ మీడియా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీఎం ఉష కోఆర్డినేటర్ ఆచార్య సి.వాణి పాల్గొని మానవ హక్కులను పరిరక్షణ చేయాల్సిన బాధ్యత న్యాయ విద్యార్థులపై ఉందని తెలిపారు. ఆచార్య టీ.సీతా కుమారి మానవ హక్కులపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవిభాగా అధ్యాపకులు, అధ్యాపకేతార సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏడు గంగమ్మలు సేవలో ఎన్జీవో నేత చెంచు రత్నం యాదవ్



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్న ఏడు గంగమ్మ జాతర కార్యక్రమంలో ఏపీఎన్జీవో సంఘం నాయకులు బుధవారం ఉదయం బాపన వీధి గంగమ్మను దర్శించుకున్నారు. (తేరు వీధి) అమ్మవారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కమిటీ నిర్వహాలు గురుకుల్ సారథ్యంలో ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ ఎంపీడీఓగా నరేంద్ర పాడల్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపంజాణి ఇండిపెండెంట్ ఎంపీడీఓ గా చిత్తపులి నరేంద్ర పాడల్ (ట్రైనీ కలెక్టర్) బుధవారం విధులలో చేరారు. శిక్షణలో భాగంగా ఇండిపెండెంట్ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పెద్దపంజాణి మండల డిప్యూటీ



ఎంపీడీఓలు శారదా దేవి, జాకీర్ హుస్సేన్ , సిబ్బంది ట్రైనీ కలెక్టర్‌కు స్వాగతం పలికి దుస్సలువతో సన్మానించారు. ట్రైనీ కలెక్టర్ అందుబాటులో వున్న పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించి, పెద్దపంజాణి మండలంలో ప్రస్తుతం అమలవుతున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యే చే సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీకి చెందిన అత్తూరు సుధాకర్ రెడ్డి భార్య సుమతికి ప్రభుత్వ విప్ విఎం థామస్ సీఎం సహాయనిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి చెక్కును అందుకున్న సుమతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే థామస్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సర్పంచ్ అబుల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాదముని రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మనోహర్ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, బూత్ కన్వీనర్ చిరంజీవి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల గుండె సంబంధిత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం

**ఈనెల 12న, గుడిపాల మండలం బొమ్మసముద్రంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఈనెల 12న (శుక్రవారం) గుడిపాల మండలం బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు గుండె, శ్వాసకోశ సంక్రమణ సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 కొత్త మెడికల్ కాలేజీలలో 7 ఇప్పటికే పూర్తి చేసి, పేద , గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం ఎంపీలు మంత్రికి గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలో వైద్యుల కొరత సృష్టించి, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను దెబ్బతీసేలా ఉన్నాయని వారు తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజల ఆందోళన వ్యక్తమవుతున్నదని, ఇప్పటివరకు ఒక కోటి కంటే ఎక్కువ సంతకాలు సేకరించబడినట్లు ఎంపీలు వివరించారు. ఈ సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు ఈ నెల 17వ తేదీన సమర్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వకూడదనే ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలంటూ వైఎస్సార్సీపీ ఎంపీలు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతోంది

**- అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తున్న ప్రభుత్వం : ఓబుల్ రెడ్డి**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాజ్యాంగ స ృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజా వ్యవస్థను నాశనం నాశనం చేస్తున్నారని వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉప్పా అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య అక్రమ అరెస్టును ఖండిస్తూ బుధవారం తుమ్మలగుంట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ అరెస్టుతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరని తేల్చి చెప్పారు. ఫీజులు చెల్లించాలని అడిగితే పోలీసులతో కొట్టించి అక్రమ అరెస్టులు చేయించి రాక్షస ఆనందం పొందుతున్న చంద్రబాబుకు తగిన చెబుతామని హెచ్చరించారు.

**ఫీజులు చెల్లించేంతవరకు పోరాటం....**

విద్యార్థులపై పోలీసులు కర్కత్వం చూపడం సబబు కాదని, పెండింగ్ లోని రూ.7,800 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు తక్షణమే విడుదల చేయాలని ఓబుల్ రెడ్డి డిమాండ్ చేశారు. చెంగల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు, ఇతర విద్యార్థులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించేంతవరకు తమ పోరాటం ఆగదని, అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, వివిధ మండల అధ్యక్షులు వినోద్, కుమార్, యశ్వంత్ రెడ్డి, శేష రెడ్డి. విద్యార్థి నాయకుడు ముని పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణ పట్టు గ్రామంలో ప్రజలకు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి మహిళా అభివ ృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వసంతా బాయి, వర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫె.ఐ.వి.లలిత కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రత్యేక శిబిరంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో డా.భారతి, డా.చంద్రశేఖర్ పాల్గొని గ్రామ ప్రజలకు కంటి, గైనకాలజీ, దంత, సాధారణ ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమనికి కె.రాజేంద్ర చెట్టి, దామోదర్ గుప్తా, కె.విజయ, కె.నాగేంద్ర కుమార్, దామోదరం స్పాన్సర్ గా వ్యవహరించారు. ఇందులో గ్రామ సర్పంచ్, సింగల్ విండో చైర్మన్ మధు శేఖర్, చైర్మన్ ముని కృష్ణ రెడ్డి, డా.ఆర్.భారతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులను ఆదుకోవాలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వుండే డప్పు కళాకారులు ఆదుకోవాలని ఆ సంఘం నేతలు కోరారు. డప్పు కళాకారులు కోసం సంక్షేమ బోర్డును



ఏర్పాటు చేసి ఆదుకోవాలని డప్పు కళాకారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం డప్పు కళాకారులు సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో డప్పు కళాకారులు సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని వెంకటయ్య డిమాండ్ చేశారు. ప్రతి కళాకారుడి కుటుంబానికి గుర్తింపు కార్డులతో పాటు రెండెకరాల సాగు భూమిని పంపిణీ చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో 60 శాతం రాయితీ, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవిత, ప్రమాద బీమాను కల్పిస్తూ కళాకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు చొప్పున కుటుంబానికి పరిహారంగా అందజేయాలని సూచించారు. కలెక్టర్ గ్రౌండింగ్ నిధుల ద్వారా డప్పు పరికరాలు కొనుగోలు చేసి ఇవ్వాలని కోరారు. మండలానికో డప్పు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, నాయకులు దేశండి అరుణాచలం, రెడ్డిపల్లి సురేష్, రాగిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విదార్థులకు అవగాహన

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లో అవగాహన పెంపు కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో



చిత్తూరు పట్టణంలోని గిరింపేట మునిసిపల్ హై స్కూల్‌లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ, మత్తుమందుల ప్రమాదాలపై విద్యార్థులకు బోధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు మరియు చిత్తూరు మహిళా స్టేషన్ ఎస్.ఐ. చిన్న రెడెప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలవాట్లు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో తెలియని లింకులు, సందేశాలు, వీడియోకాల్స్‌ను నమ్మకూడదని స్పష్టం చేశారు. ఇటీవల విస్తరిస్తున్న “డిజిటల్ అరెస్టు” మోసాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. నిజమైన పోలీసులు ఎవరినీ డిజిటల్‌గా అరెస్టు చేయరని, అలాంటి కాల్స్ వచ్చినప్పుడు వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళా స్టేషన్ ఎస్.ఐ చిన్న రెడెప్ప మాట్లాడుతూ... యువత జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని గృహ విజ్ఞాన శాస్త్ర విభానికి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో చంద్రగిరి మండలం కొత్త శానంబట్ల గ్రామంలో చేపట్టిన ప్రత్యేక వైద్య శిబిరానికి విషేస్ స్పందన లభించింది. గ్రామస్తులు పలువురు వైద్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. ఈనెల ఎనిమిదో తేదీ శానంబట్ల శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గృహ విజ్ఞాన శాస్త్ర విభాగానికి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మూడో రోజు వైద్య శిబిర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో తిరుపతి ప్రసూతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీనివాసులు, సిమ్స్ వైద్యులు డాక్టర్ రిషిక రంజిత్, పలువురు వైద్య విద్యార్థులు పాల్గొని స్థానిక ప్రజలకు వైద్య సేవలను అందించారు. గ్రామ ప్రజాలందరికి సీజనల్ వ్యాధులు అయిన జ్వరం , జలుబు, దగ్గు , మొదలగు , వాటికి మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. యశోద , పంచాయితీ కార్యదర్శి ఎస్.హరిత, సచివాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది , గ్రామ ప్రజలు , ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**– ఎమ్మెస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎంఎస్‌ఎన్‌ఈ డైరెక్టర్ చిన్న బాబు అన్నారు బుధవారం రామచంద్రపురం కుండలిలో ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఎస్సై భక్తవత్సలంగీతాంజలి స్కూల్ విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత నియమాలపై ర్యాలీ నిర్వహించారు రోడ్డు భద్రత నియమాలను విద్యార్థులు పట్టుదల సాంస్కృతి ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక వాడాలన్నారు కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని కోరారు యువత స్పోర్ట్స్ బైకులు విపరీతమైన వేగంతో నడిపి వారి ప్రాణాల యొక్క ఎదుటివారి ప్రాణాలు కలిగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ గీతాంజలి స్కూల్ యాజమాన్యం సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం డీ కొని ఒకరు మృతి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మఠం గ్రామం వద్ద బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు,రాళ్ళబూదుగూరు పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.వి కోట మండలం, దాసార్లపల్లి గ్రామానికి చెందిన చంద్రకాంత్ ఆచారి (రాజు)(30) తన పల్సర్ ద్విచక్ర వాహనంపై సొంత పనుల నిమిత్తం రాళ్ళబూదుగూరుకు వస్తుండగా మార్గమధ్యలో మఠం గ్రామం వద్ద కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై వీకోట వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుండి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో చంద్రకాంత్ ఆచారి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహంను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు గరిష్ట దిగుబడిని లెక్కించి పరిహారం చెల్లించాలి



**తడ మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ, దాని అనుబంధ రైతు సంఘం నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ ల వద్ద నిర్వహిస్తున్న నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా బుధవారం సూళ్లూరుపేట నియోజకవర్గ సిపిఐ నాయకత్వంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించి అనంతరం వ్యసాయ కార్యాలయపు ఏఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా కన్వీనర్ సి. సుధాకర్ రెడ్డి నకిలీ విత్తనాలతో రైతన్న మోసం చేసిన విత్తన కంపెనీ యాజమాన్యాన్ని రైతులను నమ్మించి మోసగించిన సూళ్లూరుపేట పూజిత ఆగ్రో ట్రేడర్స్ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మోదుగుల పార్థసారథి, కె. శ్రీనివాసులు, ఓ. కుమార్, ఇ. నాగేంద్ర బాబు, నియోజకవర్గ సమితి సభ్యులు పి. వెంకటేష్, ఏ. ఆనంద్, పి. లక్ష్మి, సి హెచ్.బాలు,కాసిం,బి. శ్రీనివాసులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన జన సేన నాయకులు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మండలంలోని తంగేడు దిబ్బ గిరిజన కాలనీ, కారిజాత గిరిజన కాలనీ చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు పేద ప్రజలకు అండగా ఉండాలని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ సూళ్లూరుపేట ఆధ్వర్యంలో పద్మజ సహకారంతో సుమారు 150 మందికి దుప్పట్లు బిస్కెట్లు పంచడం జరిగినది.ఈ కార్యక్రమకి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట బాల ఆంజనేయస్వామి ఆలయ పాలకమండలి అధ్యక్షులు వాకిచర్ల రమేష్ భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా సెక్రెటరీ బెజవాడ విజయమ్మ చేతులు ముందగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకులు షేక్ మాభాష,ఆవుల రమణ,నక్క హరిబాబు, కయ్యాల కోటి, ఆవుల దాస్, శంఖు సురేష్, సూరి,హరి,ప్రవీణ్, వెంకటేశ్వర్లు వీర మహిళలు సుజాత, పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల రక్షణ ప్రభుత్వ బాధ్యత



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** జిల్లాలో వీధి వ్యాపారుల రక్షణ ప్రభుత్వ బాధ్యతని వీధి వ్యాపారాల సంఘం జిల్లా కార్యదర్శి శివకుమార్ అన్నారు. సోమవారం 15/12/2025న తిరుపతిలో జరగనున్న వీధి వ్యాపారుల సంఘం జిల్లా సదస్సును ఉద్దేశించి బుధవారం సూళ్లూరుపేటలో వీధి వ్యాపారులతో కలసి సదస్సు కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో ఉన్న వేలాదిమంది వీధి వ్యాపారులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వీధి వ్యాపారుల చట్టం 2014 అనుసరించి వారికి అందవలసిన హక్కులను కూడా పొందలేకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన జిల్లాలో వేలాది మంది వీధి విక్రయదారులు రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్లపై ప్రధాన కూడళ్ళలో ప్రజలకు రోజువారి సమాజానికి అవసరమైనవి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరందరి హక్కులు రక్షణ, వీధి వ్యాపారుల చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతల నిబంధనలపై తిరుపతి జిల్లాలోని 6 మున్సిపాలిటీలు పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేట, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వీధి విక్రయదారుల చట్టం పై అవగాహన సదస్సును 15.12.2025 సోమ వారం ఉదయం 10.00 గంలకు, తిరుపతి బైరాగిపట్టెడ, గంధమనేని శివయ్య కృష్ణా రెడ్డి భవన్ నందు నిర్వహిస్తారని, ఈ సదస్సుకు జిల్లాలోని వీధి వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు, వీధి వ్యాపారి సంఘం నాయకుడు మణి,లక్ష్మి,శ్రీనివాసులు,బాలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి : విప్ థామస్



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలో మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు డిసెంబర్ 13వ తేదీ 9 గంటలకు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎస్ ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ లో ఉన్న ఎస్ ఎల్ వి కళ్యాణ మండపం మెగా జాబ్ మేళా నిర్వహిస్తాం కావున గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఆరు మండలాల్లో 10వ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ డిప్లమా డిగ్రీ పీజీ బీఫార్మసీ ఇంజనీరింగ్ చదువుకున్న యువతీ యువకులు పాల్గొనవచ్చున్నారు.

## శ్రీసిటీలో 'పేక్స్ ఇండియా' నీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



**సత్యవేడు, మేజర్ న్యూస్:** శ్రీసిటీలోని పేక్స్ ఎన్విరాన్ మెంటల్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ ఆవరణలో ఏర్పాటు చేసిన అత్యాధునిక నీటి/ మురుగు నీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా డా.సన్నారెడ్డి మాట్లాడుతూ, శ్రీసిటీని 'క్లీన్ గ్రీన్' పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ఇది మరో మైలురాయిగా అభివర్ణించారు. దీని ద్వారా పరిశ్రమలకు వేగవంతమైన, ఖచ్చితమైన, విశ్వసనీయ నీటి పరీక్షా సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 2015లో పేక్స్ ఇండియా తమ ప్లాంట్ ఏర్పాటుకు వివిధ ప్రాంతాలు పరిశీలిస్తున్న తరుణంలో, గ్రీన్ ఎనర్జీలో ప్రపంచవ్యాప్త ప్రాధాన్యత కలిగిన ఆ సంస్థను శ్రీసిటీకి తెచ్చేందుకు తాము కృషి చేసినట్లు తెలిపారు. ల్యాబ్ ఏర్పాటు ద్వారా పేక్స్ ఇండియా సంస్థ శ్రీసిటీ సుస్థిర పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.కాగా, నెదర్లాండ్స్‌కు చెందిన పేక్స్ ఇండియా కంపెనీ 2016లో రూ.30 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించింది. పల్ప్ అండ్ పేపర్, ఫుడ్ అండ్ బెవరేజెస్, పెట్రోకెమికల్ రంగాలకు అధునాతన రియాక్టర్ భాగాలను ఇది తయారు చేస్తుంది. ప్రస్తుతం దీనిని అనుబంధంగా ల్యాబ్ ఏర్పాటు ద్వారా టెస్టింగ్ సేవలు అందించనుంది.

## కౌశల్ ప్రతిభన్వేషణ క్విజ్ పోటీల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన వరుణ్ రెడ్డి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** కౌషల్ ప్రతిభన్వేషణ జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో వరదయ్యపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థి వరుణ్ రెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు.వారం క్రితం 2025 కౌషల్ ప్రతిభన్వేషణ పోటీలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న వరుణ్ రెడ్డి క్విజ్ పోటీ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించారు.ఈ క్రమంలో తిరుపతిలో మంగళవారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ చేతుల మీదుగా విద్యార్థి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా బుధవారం వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం రమణయ్య ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.ఈ పోటీల్లో గైడ్ మాస్టర్గా సుబ్బరామయ్య వ్యవహరించారు.కాగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి వరుణ్ రెడ్డి ఈనెల 27వ తేదీన తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్రస్థాయి కౌషల్ ప్రతిభాఅన్వేషణ పోటీల్లో కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పల్లిపట్టు నాగరాజు చెప్పారు.

## సంపద సృష్టించడం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేయడమా?

**– ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఆస్తులను పప్పు బెల్లాలకు తెలుగుదేశం ప్రభుత్వం కేటాయిస్తున్నదని, లక్ష కోట్లరూపాయలు విలువ చేసే 17 ప్రైవేటు మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయ డంతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమౌతోందని, చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ ప్రజా సంపదను దోచుకునే కార్యక్రమాన్ని చేపట్టారని రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలో తొలుత దివంగత ముఖ్యమంత్రి వై ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వైద్యకళాశాలల ప్రైవేటీకరణను నిరశిస్తూ వైఎస్సార్‌సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల బుక్‌లెట్లను వాహనంలో జిల్లా కేంద్రానికి తరలించే వాహనానికి జెండా ఊపి ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టించడం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడమా? అని ప్రశ్నించారు. పేద విద్యార్థుల కోసం జగన్ నిర్మించిన 17 వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసి, పేద విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి రెడ్డెప్ప, వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శులు అనీషారెడ్డి, కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా ఎంపీపీ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న విద్యుత్ సైకిళ్లు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సూచనలతో కుప్పం నియోజకవర్గంలో విద్యుత్ సైకిళ్ల నమూనా ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లు పూర్తి సహకారం అందిస్తున్నారు. కడపిడి వికాస్ మరమ్మత్ పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా, బుధవారం కుప్పం పట్టణ పరిధిలోని 11వ క్లస్టర్‌కు చెందిన కొత్తపేట 5వ సచివాలయ ప్రాంతంలో విద్యుత్ సైకిల్ నమూనాను ప్రదర్శించారు. 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బెస్తకుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, యూనిట్ ఇంచార్జి ముఖేష్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, పార్టీ అధ్యక్షులు మురళి, భూత్ ఇంచార్జి ఉదయ్ కుమార్, కృష్ణ నాట్టార్, 15వ వార్డు పార్టీ జనరల్ సెక్రటరీ హరినాథ్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజల్లో మంచి స్పందన తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. పర్యావరణహితం, ఆర్థికంగా ప్రయోజనకరమైన విద్యుత్ సైకిళ్లు భవిష్యత్తులో విస్తృతంగా వినియోగంలోకి రావాలని ఆకాంక్షించారు.

# తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.2.50 కోట్ల మంజూరు

**ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ మహేష్ యాదవ్**
**గంగమ్మ ఆలయ దర్శనానికి సీఎంకు ఆహ్వానం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర స్వామి స్వయాన సోదరి అయిన వెంకటేశ్వర స్వామి స్వయాన సోదరి అయిన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 2.50కోట్ల నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినందుకుగాను బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ శాప్‌చైర్మన్ అనిమిని రవి నాయుడుతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో గంగమ్మ ఆలయ దర్శనానికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబును చైర్మన్ మహేష్‌యాదవ్ ఆహ్వానించారు. అనంతరం జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి నిధుల మంజూరుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



**ఆలయ అభివృద్ధికి రెండున్నర కోటి మంజూరు...** శ్రీ తాతయ్యగుంట ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవ తో రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులను బుధవారం మంజూరు చేశారు. ఆ నిధులతో ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అవసరమైన పనులను చేపట్టనున్నారు. తాతయ్యగుంట గంగమ్మఆలయం యొక్క ఉత్తరం, తూర్పు పశ్చిమ వైపులా మిగిలిన ప్రాకార గోడ నిర్మాణం పనులు చేపట్టడం, ఉత్తరము తూర్పు పశ్చిమ వైపుల ముఖం మండపంపై అలంకార సాలహారము నిర్మాణము చేపట్టడం వంటి పనులతో పాటు మిగిలిన పనులన్నీ కూడా త్వరితగట్టిన చేపట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతోనే టీటీడీ నిధులు మంజూరు చేయించుకోవడంలో చైర్మన్ మహేష్‌యాదవ్ సఫలీకృతులయ్యారు. నైనార్ మహేష్ యాదవ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకు ఆలయాన్ని మరింత విస్తరణ చేపట్టేందుకు అవసరమైన స్థలాన్ని కూడా దాతల సహకారంతో కొనుగోలు చేయడంలో విశేషంగా కృషి చేశారు. ఆలయ అభివృద్ధి ధ్యేయంగా చైర్మన్ మహేష్ యాదవ్‌తో పాటు పాలకవర్గం శక్తివంతన లేకుండా కృషి చేస్తోంది.

**త్వరలో గంగమ్మ ఆలయ దర్శనానికి ముఖ్యమంత్రి చంద్రబాబు**

సంక్రాంతి పండుగకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన రంగంపేటకు రానున్నారు. ఆ సమయంలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దర్శనానికి వచ్చే అవకాశం ఉందని చైర్మన్ తెలిపారు.

# గణితశాస్త్రంలో ఉదయ్‌ను వరించిన పీహెచ్‌డీ పట్టా

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆళ్వార్ నగరంలోనిసన్‌రైస్ యూనివర్సిటీ నుండి గణితశాస్త్ర





విభాగంలో వెంకటచలపతి ఉదయ్ డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా పొందినట్టు ఆయన తెలిపారు. "అధునాతన గణిత అవగాహన, అంతకు మించి ఇంపల్సివ్ డిఫరెన్షియల్ సమీకరణాల డైనమిక్స్‌ను అన్వేషించడం" అనే పరిశోధన ప్రబంధాన్ని డా. గౌతమ్‌కుమార్ రాజ్‌పుట్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తిచేశామన్నారు. గణితశాస్త్రంలో కొత్తఆవిష్కరణలకు దారితీసే ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ పరిశోధన కమిటీ అత్యంత ప్రశంసించింది. ఈ శాస్త్రీయ విజయంపై కుటుంబ సభ్యులు, ఆచార్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తు ఉదయ్‌ను అభినందించారు. వెంకటచలపతి ఉదయ్ భవిష్యత్తులో కూడ గణితశాస్త్ర పరిశోధనలో విశేష సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్యాస్ బిల్ కన్నా ఎక్కువ తీసుకొన్న వారిపై చర్యలు తీసుకుంటాం

**జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేసే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య గ్యాస్



డీలర్లను హెచ్చరించారు. బుధవారం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లాలోని గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ పాజిటివ్ ప్రిస్క్రిప్షన్ సర్వే మీద మన జిల్లాలో 28 గ్యాస్ డీలర్లపై ఎక్కువ పాజిటివ్ కాల్స్ వచ్చాయన్నారు. గ్యాస్ డీలర్లకు సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ చేసినప్పుడు గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేయుచున్నారని ఐవిఆర్‌ఎస్ రిపోర్ట్స్‌లో పాజిటివ్గా వచ్చాయని, కావున మీ గ్యాస్ డెలివరీ బాయ్స్‌కి నియమ నిబంధనలను పాటించేలా చూడాలన్నారు. ఇలాంటివి జిల్లాలో మరల పునరావృతం అయితే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి నుంచి నడపాలి

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**
**సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్**

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో బాలాజీ రైల్వే డివిజన్ ను ఏర్పాటు కోసం కృషి చేస్తున్న బాలాజీ రైల్వేడివిజన్ సాధన సమితి వినతిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుమంగళవారం ఉదయం



తీసుకెళ్లారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి వినతి పత్రాన్ని రైల్వే జిఎంకు మంత్రి బీసీ జనార్ధన్, కలెక్టర్ వెంకటేశ్వర్ సమక్షంలో ఎమ్మెల్యే అందచేశారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతికి తిరుపతి నుంచి ఒకే రోజు వెళ్లి వెనక్కి వచ్చే వీలున్న గూడూరు విజయవాడ మధ్య నడిచే ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ ను తిరుపతి నుంచి నడపాలని జిఎం ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు దీనితో అమరావతికి ఒక రోజులోనే పని చూసుకుని వెనక్కి వచ్చే వెసులుబాటు తిరుపతి వాసులకు లభిస్తుందని ఆయన వివరించారు అలాగే హైదరాబాద్ గూడూరు మధ్య నడిచే సింహపురి ఎక్స్‌ప్రెస్ ను తిరుపతి వరకు పొడిగించాలని ఆయన జిఎం ను కోరారు. అలగే తిరుపతి – విశాఖ మధ్య వందే భారత్‌ను ట్రైన్ వేయాలని ఆయన్ను ఎమ్మెల్యే కోరారు. కాగా దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వారణాసి ద్వారకాలకు తిరుపతి నుంచి రైళ్లు నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బాలాజి డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి బుచ్చిబాబు నాయుడు అనిల్ కుమార్ శేషగిరి రావు పాల్గొన్నారు.

# వైభవం ఏడు గంగమ్మలు జాతర కమనీయం

**భక్తులు సంతోషం..**
**చక్కటి ఏర్పాట్లు. వివిధ రూపాల్లో అమ్మవార్లు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి ఏడాది పట్టణంలో వైభవంగా నిర్వహించే ఏడు గంగమ్మల జాతర కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సభ్యులు వైభవంగా జాతర నిర్వహించారు. బుధవారం ఉదయం వారి వారి స్థానాల్లో ఏడు గంటలకు విచ్చేయగా, పూర్ణ కుంభం, కర్పూర హారతులతో ఏరియా ప్రాంత ప్రజలు స్వాగతం పలుకుతూ అమ్మవారికి అంబళ్లతో ఘనస్వాగతం పలికారు.

**భారీగా మొక్కులు తీర్చుకున్న భక్తులు...** ప్రతి వీధిలో వెలసిన అమ్మవార్లకు మొక్కులు చెల్లించేందుకు భక్తులు స్థాయి తగ్గట్టు కోరికలు నెరవేరాలని బలిగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వాహనాలపై అమ్మవారు ప్రదర్శించి ఊరేగింపుగా ఒకరి



తర్వాత ఒకరు వారి వారి స్థానాలకు రావడంతో భక్తులు భక్తి భావంతో నీరాజనాలు అర్పించారు.

**చక్కటి ఏర్పాట్లు.. శభాష్ పోలీస్ సిబ్బంది...** జాతర సందర్భంగా పోలీసులు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫికు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిఎస్పి నరసింహమూర్తి సారధ్యంలో పట్టణ సిఐలు, ఎస్సైలు, అమ్మవారి స్థావరాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సభ్యులు తదితరులు దగ్గరుండి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనంతో పాటు కుంకుమ గాజులు పంపిణీ చేపట్టారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోనేలా అవగాహన పెంచండి

**- ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం వికసిత్ భారత్-2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుదామని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరము నందు ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు నగర మేయర్ అముద, లతో కలిసి వైద్య ఆరోగ్యం విద్యాకు సంబందించిన పథకాలు, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఇదివరకే వివిధ జిల్లాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరిగిందని,చిత్తూరు జిల్లా రావడం ఇది రెండో సారి అని ఈ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించడం మన లక్ష్యమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో మన దేశ అభివృద్ధిని ముందుకు నడుపుతున్నారని, మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలో అగ్రగామి రాష్ట్రంగా, అన్నీ రంగాల్లో ముందుండే విధంగా తయారు చేసేందుకు విజన్-2047 కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విద్యా - వైద్య స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో చిత్తూరు జిల్లా అగ్రగామిగా నిలవాలి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సంకల్పానికి అనుగుణంగా విద్యా - వైద్య రంగంలో చిత్తూరు జిల్లా మంచి ఫలితాలు సాధించాలనిజాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల అమలు గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆయుష్మాన్ భారత్ - డా. ఎన్టీఆర్ వైద్య సేవతో ఆరోగ్య చిత్తూరు జిల్లా ముందు వరుసలో ఉండే విధంగా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో విజన్ -2047, స్వర్ణకుప్పం-2029 కార్యక్రమాల్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉపాది హామీ పథకం కింద 150 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, సి సి రోడ్లు అనిమల్ షెడ్లు తదితర పనులు మంజూరు చేసి 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని పనులు పూర్తయిన సందర్భంగా బిల్లులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి బకాయిల కొరకు ప్రభుత్వానికి నివేదికల అందజేయడం జరిగిందని తెలిపారు, చిత్తూరు జిల్లా పట్టణానికి దాహార్తి తీర్చడానికి అడవిపల్లె రిజర్వాయర్ నుంచి త్రాగునీటి పైపులు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు, వివిధ సంక్షేమ పథకాలు అరులైన వారికి అందజేయడానికి సంబంధిత అధికారులకు దిశా దశ నిర్దేశాలు జారీ చేయడం జరిగిందని



వివరించారు. సీజన్ వ్యాధుల పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. దీనితో పాటూ ఓహెచ్ ఆర్ ట్యాంకుల మరమ్మత్తులకు యుద్ధ ప్రాతిపదిన పనులు చేపడుతున్నామని వివరించారు. అనంతరం చైర్మన్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఈరోజు సంబంధిత అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యం మరియు విద్యాకు సంబంధించిన పథకాలు, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందిపీఎం మాతృవందన యోజన, జననీ సురక్షా యోజన (జేఎస్వై), జననీ శిశు సంరక్ష కార్యక్రమం, రాష్ట్రీయ కిషోర్ స్వస్త కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ఎన్టీఆర్ వైద్య సేవ, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ భోజన పథకం, పీఎం తదితర పథకాలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే జల్ జీవన్ మిషన్, అమృత్ పథకాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, పురోగతికి అవసరమైన కార్యాచరణపై సూచనలు చేయడం జరిగింది. బహుళ ప్రయోజనాల పీఎం సూర్యఘర్ పథకం అమల్లోనూ మరింత చొరవ చూపాలన్నారు. జిల్లాలో 19 నుండి 45 సంవత్సరాల వయస్సు వారికి 2025 - 26 సంవత్సరానికి అనీమియా పరీక్షలు లక్ష్యం 11,835 అయితే ఇప్పటివరకు అయిన పరీక్షలు 9,982 అందులో 3,353 అనీమియా కేసులు గుర్తించడం జరిగింది. ఇందులో 2,902 మందికి చాలా తక్కువగా, 450 మందికి ఒక మోస్తరుగా, ఒక్కరికి తీవ్రంగా రక్తహీనత ఉంది, వీరందరికి ఈ సమస్య నుండి బయటపడడానికి ముఖ్యంగా 5 నుండి 19 సంవత్సరాల వారికి, గర్భిణులకు అవసరమైన వైద్యం అందించి మందులు అందిస్తూ అనీమియా ముక్త్ భారత్ కోసం అధికారులు కృషి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించడం




జరిగింది.ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ క్రింద ప్రతి 15 రోజులకు ఒకసారి ముందస్తు కాన్పులను తగ్గించడానికి స్కాన్లు మరియు రక్త పరీక్షలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి నెల 9, 10 వ తేదీ అన్ని ప్రభుత్వం ఆస్పత్రులలో గైనకాలజిస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు, సేవలు అందిస్తున్నట్లు అధికారులుతెలిపారు.జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని.. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ 4,999 మంది (2024 - 25 5 9,431 మంది) శిశువులు ఆసుపత్రులలో జన్మించగా, ఇందులో 97% గర్భిణులకు పోషక ఆహారం కోసం జననీ సురక్షా యోజన ద్వారా 700 రూపాయిలు మరియు సుఖీభవ ద్వారా 300 రూపాయిలు కలిపి మొత్తం 1000 రూపాయిలు చెప్పున అక్టోబర్ 44.42 లక్షల రూపాయిలను 2024 25 లో 80.54 లక్షల రూపాయలు ఈ సంవత్సరంలో ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు లబ్ధిదారులకు అందించడం జరిగింది. అదేవిధంగా జననీ శిశు సంరక్ష కార్యక్రమం ద్వారా ఉచిత పౌష్టికాహారం, మందులు, వైద్య పరీక్షలు వంటి సేవలు కోసం ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 15 లక్షల రూపాయిలను (2024 - 25 లో 28.29 లక్షల రూపాయలు) వినియోగించినట్లు అధికారులు తెలిపారు. స్వరా?ంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టిసారిస్తోంది.. ఈ క్రమంలో మాతా శిశు మరణాల రేటును తగ్గించడంపై అధికారులకు సూచనలు చేసినట్లు వెల్లడించారు.స్కూల్ ఐ స్క్రీనింగ్ కార్యక్రమం క్రింద జిల్లాలో పాఠశాలలో కంటి పరీక్షలను చేయగా, 3400 మందికి ( గత సంవత్సరం 3,500 మంది) కళ్ళ జోడులు అవసరం అవ్వగా అందరికి అందించడం జరిగింది. మరో 524 మందికి ఈ సంవత్సరం ఇప్పటివరకు (గత సంవత్సరం 1,950 మంది ) కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది.సీజనల్ వ్యాధులకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పలు సంక్షేమ పథకాలపై సమీక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసులు, జిల్లా వైద్య శాఖ అధికారి సుధారాణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డిఇఒ వరలక్ష్మి, సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటరమణ, డ్వామా పిడి, రవికుమార్, విద్యుత్ అధికారి ఇస్మాయిల్, వ్యవసాయ అధికారి మురళీకృష?, హౌసింగ్ పిడి సుబ్రహ్మణ్యం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల ఒత్తిడి భరించలేకనే మహీధర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నమా!

**- నాలుగవ అంతస్తు నుంచి ఎలా దిగుతారు ? ఎలా ఎక్కుతారు ?**
**- అర్ధరాత్రి అన్నం కోసం బయటకు వెళ్లారంటే అర్థం ఏమిటి ?**
**- మీరు అన్నం పెట్టడం లేదనా..? ఆ అన్నం బాగలేదనా ?**
**- ఈ ప్రశ్నలకు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సమాధానం చెప్పాలి**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చదువుల ఒత్తిడిని భరించలేకనే మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడితే ఆ విషయం పక్కదారి పట్టించి అర్ధరాత్రి ఆ పిల్లాడు అన్నం కోసం దొంగ దారిలో బయటకు వెళ్లే ప్రయత్నం చేసి కింద పడినట్టు కళాశాల సిబ్బంది చెబుతున్నారు.. అంటే అర్ధరాత్రి వరకు అన్నం పెట్టలేదా ? ఒక వేళ మీరు అన్నం పెట్టినా అది బాగోలేక బయట తినడానికి వెళ్లారా ? అది కూడా నాలుగవ అంతస్తు నుంచి కిందకు ఎలా దిగుతారు ? మళ్లీ ఎలా ఎక్కుతారు ? రెండు చేతులు కూడా సక్రమంగా పట్టని కిటికీ నుంచి కొందకు దూకారని చెబితే ఎవ్వరు నమ్ముతారన్న ఆలోచన కూడా కాలేజీ సిబ్బంది కల్లబొల్లి మాటలు చెబుతున్నారంటే వీరిని ఏమనాలి..? నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సూచన మేరకు బుధవారం సంఘటన జరిగిన కాలేజీ ముందు బుధవారం ఆందోళన చేపట్టారు.



చంద్రగిరి మండలం అగరాల వద్దనున్న నారాయణ విద్యాసంస్థలో అన్నమయ్యజిల్లా కలికిరికి చెందిన మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతు వున్నాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆ యువకుడు రక్తపు గాయాలతో పడుందగా కాలేజీ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ఏం జరిగిందని ఆరా తీయగా అతను కిటికీలో నుంచి బయటకు వచ్చి పైపుల ద్వారా కిందకు దిగే ప్రయత్నంలో కిందపడి దెబ్బలు తగిలినట్టు బుకాయిస్తున్నారన్నారు. నిజంగా పైపుల ద్వారా కిందకు దిగాలని అనుకుంటే చేయి జారితే చచ్చిపోతామని ఆ పిల్లాడికి తెలియదా..? ప్రాణాలకు తెగించి అన్నం కోసం బయటకు వెళతారా ? కాలేజీ సిబ్బంది చెబుతున్న మాటలు చూస్తుంటే అనుమానంగా వుందని, ఆ పిల్లాడిపై చదువుల ఒత్తిడి తేవడం వల్లనే తట్టుకోలేక ఆత్మహత్యప్రయత్నం చేసినట్టుగా తెలుస్తోందన్నారు. నిజాలు బయటకు రావాలంటే పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, నారాయణ విద్యాసంస్థల యజమాని రాష్ట్ర మంత్రి కావడం వల్ల పోలీసులు ఆ కేసును అణగదొక్కుతారు తప్ప లోతుగా విచారణ చేపట్టరని ఆరోపించారు. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేసే నారాయణ విద్యాసంస్థల యజమాన్యం పిల్లల రక్షణలో అశ్రద్ధ చూపడం పట్ల విద్యార్థుల సంఘం నుంచి పోరాడుతామని, అవసరమైతే న్యాయ స్థానాల్లో కేసులు వేస్తామని హెచ్చరించారు. అంతకుముందు నారాయణ విద్యాసంస్థ ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు వినోద్, ఎస్సీయూ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆర్సీపురం అధ్యక్షులు యశ్వంత్‌రెడ్డి, వైవీపాలెం అధ్యక్షులు శేషారెడ్డి, ఎన్ఎల్ఎస్ఏ విద్యార్థి నేత సుందర్, బీఎన్ఎస్ విద్యార్థి సంఘం నేత విక్రమ్ యాదవ్, బీసీ స్టూడెంట్ యూనియన్ నాయకులు తిరుమలేశు లు పాల్గొన్నారు.

# జిల్లా పార్టీ కార్యాలయానికి కోటి సంతకాలు సేకరణ పత్రాలు

**- జెండా ఊపి తరలించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ పత్రాలను శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయానికి జండా ఊపి తరలించారు. ఈ కోటి సంతకాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షను, ముఖ్యంగా పేద విద్యార్థులు, వైద్య సేవలు కోరుకునే సామాన్య ప్రజలు మనోభావాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారనేదానికి ఈ కోటి సంతకాలే బలమైన సాక్ష్యం. ఈ సంతకాలు పత్రాలను గవర్నర్ దృష్టికి వైయస్ఆర్సీపీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకెళ్లన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశీలకులు ఓడురు గిరిధర్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, బ్రి సుదర్శన్ రెడ్డి, రత్నంరెడ్డి, సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్‌రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, గంగారి రమేష్, రేణిగుంట సర్పంచ్ నగేష్, ప్రభాకర్,మున్నా రాయల్ ,పటాన్ ఫరీద్, గోరా, సాగిర బి, పసల సుమతి, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, నివేత,రాజి, పర్వీన్, సరోజమ్మ, పులి రామచంద్ర, శ్రీవారి సురేష్, కొగిలి సుబ్రమణ్యం, మునిశేఖర్, పసల కృష్ణయ్య, శివ కుమార్ యాదవ్, అస్లాం, రంగయ్య, గఫూర్, ఫజల్, చింత రాజేంద్ర, చెంచయ్య నాయుడు, ఖదీర్, జీవీకే రెడ్డి, గాదిపాకుల కిరణ్, శ్రీరాముల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జనసేనా పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తుళ్లూరిని కలిసిన జనసైనికులు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** జనసేనా పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తుళ్లూరిని మంగళగిరి జనసేనా ప్రధాన కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జ్ సిరివేలు చిన్నా రాయల్ నియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్ , పుంగనూరు పి ఎ సి ఎస్ ఛైర్మెన్ పగడాల రమణ, రొంపిచర్ల ఏఎంసి డైరెక్టర్ రెడ్డీ శివ రాయల్, మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గంలో జరగబోవు కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని రామ్ తాళ్లూరి తో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించారని నియోజకవర్గంలో జరగబోవు బహిరంగ సభకు ఆయన ఆహ్వానించమన్నారు.

## లింగాపురంలో వైద్య శిబిరం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**
లింగాపురం గ్రామ సచివాలయంలో తిరుపతి రమాదేవి హాస్పిటల్ వారు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. సర్జన్ డాక్టర్ రఘునాథన్, వారి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 120 మందికి పరీక్షలు చేయగా అందులో కొంతమంది న్యూరాలజీ జనరల్ సర్జరీ కోసం తిరుపతికి తీసుకెళ్లారు.ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందించి తిరిగి వారిని స్వస్థలాలకు చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి విజయభాస్కర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శ్రీరాములు, బట్టందొడ్డి క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి, లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తి, మండల జనరల్ సెక్రెటరీ చలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకరప్ప, పాల్గొన్నారు.

## బసవరాజుకండ్రిగలో ఉచిత పశువైద్య శిబిరం

మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ బసవరాజు కండ్రికలో బుధవారం ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 140 పశువులు, దూడలకు నులిపురుగుల నివారణకు డీ వార్మింగ్ మందులు, 30పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు అందించారు. 30 దూడలకు సాధారణ చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పశు సంవర్ధక శాఖ ఏడీ సుజాత, రాయలపేట, శంకర్రాయలపేట, కీలపట్ల పశు సంవర్ధక శాఖ అధికారులు వినితకుమారి, సరిత, కల్పన, సిబ్బంది రెడ్డి కుమార్, నాయకులు మురహరిరెడ్డి, రామచంద్ర, శంకర తదితరులు పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి ఫస్ట్

**– 116 గ్రామ పంచాయతీలు 1,16,000 సంతకాలు**
**– తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు చేరిన ప్రతులు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రవైటేకీరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి నియోజకవర్గం ఫస్ట్ ప్లేస్ దక్కించుకుంది. మూడు రోజులకు ముందుగానే (ఈనెల 8వ తేదీ ఆదివారం) కోటి సంతకాల సేకరణకు సంబంధించిన ప్రతులను మండలాల నుంచి తీసుకువచ్చి నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అప్పగించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కష్టపడి సంతకాలు సేకరించిన వారందరికీ ఆత్మీయ విందును ఏర్పాటు చేసి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా సేకరించిన సంతకాల ప్రతులను ప్రత్యేకంగా తయారు చేయించిన అట్టపెట్టెల్లో పెట్టి సీల్ వేయించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బుధవారం తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు ప్రత్యేక వాహనంలో తరలించారు. తిరుపతి పద్మావతీపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంకు తీసుకువెళ్లిన చంద్రగిరి నియోజకవర్గ కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు. అయితే ఈ అప్పగింత కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు అందుబాటులో లేనందున హాజరుకాకపోవడంతో స్థానిక పార్టీ నేతలు తీసుకువెళ్లి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు.

**116 పంచాయతీలు 1,16,000 సంతకాలు**

చంద్రగిరి నియోజకవర్గంలోని 116 గ్రామ పంచాయతీలు, 108 గ్రామ సచివాలయల పరిధిలోని పల్లెల్లో కోటి సంతకాల ప్రజా ఉధ్యమాన్ని స్థానిక పార్టీ నేతలు ప్రతి ఇంటికీ తీసుకు వెళ్లారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం వల్ల కలిగే ఇబ్బంది, జరిగే నష్టాలను వివరించి వారి నుంచి సంతకాలు సేకరించారు. రాజ్యాంగ బద్ధంగా గవర్నర్‌ను కలసి ప్రభుత్వం తీసుకున్న ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైఎస్‌ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఒకేఒక్క పిలుపుతో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సంతకాలు పెట్టి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ఏ నియోజకవర్గం చేయనంతగా చంద్రగిరి నుంచి అత్యధిక సంతకాలు సేకరించి అందించడంతో భూమన కరుణాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు.

# తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 2.50 కోట్ల మంజూరు

**– ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ మహేష్ యాదవ్...**
**– గంగమ్మ ఆలయ దర్శనానికి సీఎంకు ఆహ్వానం...**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర స్వామి స్వయాన సోదరి అయిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి స్వయాన సోదరి అయిన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 2.50 కోట్ల నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినందుకు గాను బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తో కలసి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో గంగమ్మ ఆలయ దర్శనానికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబును చైర్మన్ మహేష్ యాదవ్ ఆహ్వానించారు. అనంతరం జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలసి నిధుల మంజూరుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఆలయ అభివృద్ధికి రెండున్నర కోటి మంజూరు...**

శ్రీ తాతయ్యగుంట ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులను బుధవారం మంజూరు చేశారు. ఆ నిధులతో ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అవసరమైన పనులను చేపట్టనున్నారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయం యొక్క ఉత్తరము తూర్పు పశ్చిమ వైపులా మిగిలిన ప్రాకార గోడ నిర్మాణం పనులు చేపట్టడం, ఉత్తరము తూర్పు పశ్చిమ వైపుల ముఖం మండపంపై అలంకార సాలహారము నిర్మాణము చేపట్టడం వంటి పనులతో పాటు మిగిలిన పనులన్నీ కూడా త్వరితగట్టిన చేపట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతోనే టీటీడీ నిధులు మంజూరు చేయించుకోవడంలో చైర్మన్ మహేష్ యాదవ్ సఫలీకృతులయ్యారు. నైనార్ మహేష్ యాదవ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకు ఆలయాన్ని మరింత విస్తరణ చేపట్టేందుకు అవసరమైన స్థలాన్ని కూడా దాతల సహకారంతో కొనుగోలు చేయడంలో విశేషంగా కృషి చేశారు. ఆలయ అభివృద్ధి ధ్యేయంగా చైర్మన్ మహేష్ యాదవ్ తో పాటు పాలకవర్గం శక్తివంతన లేకుండా కృషి చేస్తోంది. త్వరలో గంగమ్మ ఆలయ దర్శనానికి, సంక్రాంతి పండుగకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం మైన రంగంపేటకు రానున్నారు. ఆ సమయంలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దర్శనానికి వచ్చే అవకాశం ఉందని చైర్మన్ తెలిపారు.

## గ్రామీణ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

**కుప్పం, మేజర్ న్యూస్:** గ్రామీణ స్థాయిలో బిజెపి క్యాడర్ ను మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి కుప్పం ఇంచార్జ్ ఎన్‌ఎస్ తులసి నాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ పేర్కొన్నారు. కుప్పం మండలం పైపాల్యం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వడివేలు అధ్యక్షతన బీజేపీ కుప్పం మండలం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.గ్రామాల వారీగా బూత్ నాయకులను నియమించి, పార్టీ విధి విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఏ విధంగా సన్నద్ధం కావాలని చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు.



## ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలను అందిస్తాం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశానుసారం ప్రస్తుతం కర్ణాటక రాష్ట్ర పర్యటనలో వున్న ఎంపీడీవో మైసూరు జిల్లా గర్గేశ్వరి గ్రామ పంచాయతీ కార్యాలయమును సందర్శించి, సంభందిత అధికారులతో కలసి రికార్డుల నిర్వహణ , కార్యక్రమాల పర్యవేక్షణ, పౌర సేవలు తదితర విషయములపై చర్చించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలన విధి, విధానాలను అధ్యయనం చేసి ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలను అందిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ డి ప్రకాష్, గర్గేశ్వరి గ్రామ పంచాయతీ పిడిఓ , టీము సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.





# మేరుగకు కోటి సంతకాల పత్రాల అందజేత




**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పత్రాలను ఎంఎల్సీ మేరుగ మురళీధర్‌కు అందచేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గశీలో సేకరించినసంతకాల పత్రాలను అందచేశారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల సంతకాల పత్రాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయనికి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మేరుగ మురళీధర్ ఆధ్వర్యంలో పంపించడం జరిగింది. మేరుగ మురళీధర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019-2024 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు కట్టించడం జరిగింది. అందులో ఏడు కాలేజీలను పూర్తి చేసి క్లాసులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం జరుగుతూ ఉందన్నారు. దీన్ని వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోటి సంతకాల ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అన్ని మండలాల అధ్యక్షులు సహకారంతో సీనియర్ నాయకులు అన్ని మండలాల మండల కమిటీ నాయకులు జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని గూడూర్ నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తి చేసుకొన్నట్లు తెలిపారు. గూడూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు జండా ఊపి నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది. ఈ కోటి సంతకాల ఉద్యమానికి సహకరించిన అన్ని గ్రామాల నాయకులకు, ముఖ్యంగా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, కోట మండలం అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, చిట్టమూరు మండలం అధ్యక్షులు సన్నా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు రూరల్ మండలం అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వాకాడు మండలం అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు, డియూసిసి సభ్యులు గొట్టికాటి రవీంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు దువ్వూరు లోకేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు రెడ్డి, ఓడూరు బాలకృష్ణ రెడ్డి, పేట రాజీవ్ రామ్ రెడ్డి అట్లా శ్రీనివాసులు రెడ్డి, శేషిధర్ రెడ్డి, మహిళా నాయకులు సుజనా రెడ్డి, రేష్మ, దీప్తి, సర్వేపల్లి శీనయ్య, అన్నం మురళి, కె ఎం పూర్ణ చంద్ర, అశోక్ రెడ్డి, సుభాన్, సతీష్, ప్రశాంత్ రెడ్డి, రఫీ అల్తాఫ్, జలీల్, మనుబోలు రూపేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ మేధావి వర్గం అధ్యక్షులు నందవరం సుబ్బారావు, గూడూరు నియోజకవర్గ ఆర్‌టిఐ విభాగ అధ్యక్షులు షేక్ కాలేషా, కోట జడ్పిటిసి దాసరి కోటయ్య, సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి చెంచురాఘవ రెడ్డి, పాదర్తి రాధా కృష్ణారెడ్డి, శశి రెడ్డి, గూడలి వేమారెడ్డి షనీల్ రెడ్డి, విజయ్ రెడ్డి, తన్నమాలా కోటా రెడ్డి, ననిమేల మస్తాన్, గోనెపల్లి మస్తాన్, పుట్ట నారాయణ, ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర,సోషల్ మీడియా కన్వీనర్ కో కన్వీనర్లు ఆములూరు నాగార్జున శ్రీరాంసురేష్, స్వరూప్, కనుపూరు జగదీష్, మంతల మని, గంపల కోటేశ్వర రావు, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గణిత అష్టావధానం

**యాదమరి, మేజర్‌న్యూస్:** గణిత అష్టా అవధాని హెచ్.అరుణ శివప్రసాద్ బుధవారము. యాబైవ అష్ట అవధానంను హెచ్.యం, ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం గణిత విభాగం ఉపాద్యాయులు కనకాచారి, యం.భారతి, రాకేష్ సహకారంతో నిర్వహించడం జరిగింది. 8మంది పృచ్ఛకులు వచ్చి గణితంలో ప్రశ్నలు మీద ప్రశ్నలు వేస్తుంటే అవధాని చక్కచక్కని సెకన్లలలో జవాబు చెప్తుతూ ఉంటే, అందరు అశ్చర్యపరచి అనందించినారు. ఈ కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారులు టి.రుక్మిణీ మ్మ,హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్,బంగారు పాళ్యం విద్యాశాఖ అధికారి ఎస్.రమేష్ బాబు, రిటైర్డ్ హెచ్.సరల .యం.యూషఫ్, చంద్ర శేఖర్ , రాజ్యలక్ష్మి,చిట్టెమ్మ,మాధ్య పోరం నాయకులు చంద్రమ్మ నాయుడు, జె.వి.వి ప్రతినిధులు విచ్చేసినారు. కార్యక్రమం అనంతరం అవధాని అరుణ్ పాఠశాల ఉపాద్య బృందం ఘనంగా, సత్కరించి సన్మానించిచారు. ఈకార్యక్రమంనకు సుమారుగా వందమందికి పైగా ఉపాద్యాయ, మేధావులు విచ్చేసారు. మండలంలోనే ఇలాంటి అష్టావధానం కార్యక్రమం మొట్టమొదటిది. ఇదే అనుటలో సందేహంలేదు.



## మధుమేహ వ్యాధి శిబిరానికి విశేష స్పందన

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం బెంగళూరు జీవస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్ శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బెంగళూరు జీవస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరం ద్వారా ఐదు రకాలైన వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలను మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబాలు బాగుపడతాయి

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శాంతిపురంలో 'ఆదాయ అవకాశాలు మహిళల కోసం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. టిడిపి అధికార ప్రతినిధి మాజీ టీటీడీ బోర్డు సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసుల మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబాలు బాగుపడతాయని, మహిళా అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారుచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సాధ్యమైనన్ని పథకాలు తెచ్చి వారికి ఆర్థికాభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. మహిళలు కూడా ఈ అవకాశాలను అందుగుచ్చుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ విశ్వనాథ్ నాయుడు,విజయరామిరెడ్డి, రెస్కో డైరెక్టర్ అనసూయ, కడ మెంబర్ సుగుణమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గోపాల్, నాయకులు మహిళలు పలువురు పాల్గొన్నారు.




## జిల్లా చేయని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు జిల్లా నినాదంతో ఏర్పడిన జెఎసికి ఎపి బహుజన ఐక్య వేదిక సభ్యులు మద్దతు తెలిపారు. బుధవారం గూడూరు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 4వ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు దీక్షలలో కోట నుండి విచ్చేసిన బహుజన ఐక్య వేదిక సభ్యులు కూర్చున్నారు. జెఎసి సెంట్రల్ కమిటీ కన్వీనర్ బి దశరథరామిరెడ్డి మాట్లాడుతూ జేఏసీ చేస్తున్న దీక్షకు మద్దతుగా కోట నుండి గూడూరుకు వచ్చి దీక్షల్లో కూర్చోవడం పట్ల ఆ వేదిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉద్యమాన్ని గూడూరు అన్ని గ్రామాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యతనియోజకవర్గంలోని ప్రతి పౌరుడిపై ఉందన్నారు. బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, పనబాక హేమంత్ గని మాట్లాడుతూ గూడూరును జిల్లా చేయాలనే సంకల్పంతో జేఏసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్, పరుచూరు బాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలుగా, ఆశాస్త్రీయంగా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలిపిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ నాయకులు అప్పటి విపక్ష నేతలు చంద్రబాబు, లోకేష్ గూడూరు ప్రజలకు నెల్లూరులో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గూడూరు ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అయినందున ఈ ఉద్యమంలో స్వచ్ఛందంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథరామిరెడ్డి, కో కన్వీనర్ సీహెచ్. ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జమాలుల్లా, కేఆర్. రెడ్డి, శంకర్ రెడ్డి, శివ రామిరెడ్డి, నిరంజన్ రెడ్డి, బాలకృష్ణం రాజు, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, ప్రధాన కార్యదర్శి పాల మల్లి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పనబాక హేమంత్, శంకర్ రెడ్డి, సలహాదారులు జడ్డ వెంకటయ్య, పర్వతాల వెంకట రమణయ్య, ప్రింట్ మీడియా ప్రతినిధులు ఉడతా శరత్ యాదవ్, పర్చూరు బాలకృష్ణ, ఆత్మకూరు సురేష్, వెంకటయ్య, కిషోర్, కోటి, నిరంజన్, జేఏసీ నాయకులు లేబాకు సుబ్బయ్య, షేక్ ఇబ్రహీం, గౌస్ బాషా, షంషుద్దీన్, ఎండి. ఇబ్రహీం, శ్రీను, శశికుమార్, మనోజ్, ఎం. సునీల్, మల్లికార్జున్, మస్తాన్, షఫి హరన్, వై. సునీల్, వెంకటేష్, మణి, బీఐవీ సభ్యులు మీజూరు శ్రీను, రాజగోపాల్, సంయుక్త కార్యదర్శి ఏలూరు దేశయ్య కుదురు కోటి, భూపతి సాయి, కోట్లపూడి జయ శేఖర్, ఈదురు మణి, గిద్దలూరు రఘు, గాయకులు నవకోటి బాబురావు, కార్యవర్గ సభ్యులు ఈదురు శివ, ఎంబేటీ సాయి, పనబాక ప్రేమ్, రాయపు సురేష్, పనబాక గౌతమ్, జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.



## వాకాడు తాలూకా ఎన్జీఓ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**వాకాడు, మేజర్‌న్యూస్:** ఏపీ ఎన్‌జిజిఓ అసోసియేషన్ వాకాడు తాలూకా ఎన్నికలు వాకాడు ఇరిగేషన్ కార్యాలయం నందు బుధవారం నిర్వహించడం జరిగింది, ఈ ఎన్నికలకు గూడూరు తాలూకా కార్యదర్శి తనూజ్ కుమార్ ఎన్నికల అధికారిగా ,తిరుపతి తాలూకా కోశాధికారి ఎం శ్రీనివాసులు సహాఎన్నికల అధికారిగా, తిరుపతి జిల్లా కమిటీ కోశాధికారి బి లలిత్ కుమార్ పరిశీలకులుగా వ్యవహరించారు, మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో ఒక్కొక్క పోస్టుకు గాను ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో, ఎన్నికల అధికారి ఓ తనూజ్ కుమార్ ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు.నూతన కార్యవర్గంలో వాకాడు తాలూకా అధ్యక్షులుగా టి కృష్ణయ్య,సహా అధ్యక్షుడు అఖిల్ కుమార్,ఉపాధ్యక్షులుగా ఎం ఎస్ ప్రసాద్,సిహెచ్ కృష్ణారావు, కె.రవీంద్రకుమార్, కార్యదర్శిగా వై శంకరయ్య, సంయుక్త కార్యదర్శులుగా జి సంపూర్ణ,డి మహేంద్ర,టి సురేష్,మహిళ సంయుక్త కార్యదర్శిగా ఆర్ సరోజనమ్మ, కోశాధికారిగాజె చిట్టెమ్మ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వాకాడు కార్యవర్గ సభ్యులు చేత ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు, తర్వాత జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏపిఎన్‌జిజిఓ అసోసియేషన్ చైర్మన్ ఎస్ సురేష్ బాబు మాట్లాడుతూ యువతకు, మహిళలకు, గెజిటెడ్ అధికారులకు, సమ ప్రాధాన్యత ఇస్తూ కార్యవర్గాన్ని ఎన్నుకున్న వాగాడు తాలూకా ఎన్జీవో సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు,రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి.రమణ నాయకత్వం బలోపేతం అయ్యేవిధంగా సంఘ కార్యక్రమాలు నిర్వహించుకోవా లని, ఉద్యోగల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొనాలని పటిష్ట నాయకత్వంతో తిరుపతి జిల్లాలో బలమైన తాలూకాగా వాకాడు తాలూకా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గూడూరు తాలూకా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, నాయుడుపేట అధ్యక్షులు శ్రావణ్ కుమార్, గురు కుమార్ పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకు సహకరించండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ( సిపిఎస్)ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపిఎస్) అమలు చేయడానికి మీవంతు సహకారం అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ లకు ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రెండు జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాలకు వెళ్లి అసోసియేషన్ నాయకులతో కలిసి చీర్లకిరణ్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పెండింగ్‌లో ఉన్న డిఏ, ఐఆర్ విడుదల, నూతన పిఆర్సి అమ్ములు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను పంపించాలని తాము వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ చైతన్య యాత్ర ముగింపు కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాలేల రామాంజనేయులు,అధ్యక్షుడు బాజీ పఠాన్,ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు,బాలకృష్ణ పార్వతీపురం మన్యం జిల్లా,శ్రీకాకుళం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, తిరుపతి జిల్లా కోశాధికారి చలపతి అలాగే ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## ఆటలతో.. ఆరోగ్యం..ఆహ్లాదం.. ఆనందం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డాక్టర్ వైసీ జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఇంటర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జి. రామకృష్ణా రావు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకే చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ వీజీ ప్రతాప్ కుమార్‌లు హాజరయ్యారు. ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని ఆరోగ్యంగా ఉండాలంటే ఫిట్నెస్ ఉండాలని ఈ ఫిట్నెస్ ఆటల వల్ల వస్తుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు సరైన ఒక ఆటలో నైపుణ్యంగా ఉండాలని అప్పుడే ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. అనంతరం డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ మీ ఉత్సాహం చూస్తుంటే నాకు నా విద్యార్థి దశ గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ కూడా వస్తుందని అన్నారు. కుప్పం నియోజకవర్గ స్థాయిలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన క్రికెట్, వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానంలో డాక్టర్ వైసీ జేమ్స్ యెన్ పాలిటెక్నిక్ విద్యార్థులు నిలవడం ఈ కళాశాలకు గొప్ప పేరు తెస్తుందని తెలిపారు. క్రికెట్ టీమ్, వాలీబాల్ టీమ్‌లలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ వారికి ట్రోఫిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ జిమ్ దాము, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ మానుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేసిన దుర్మార్గపు చర్యలను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపట్టి సేకరించిన కోట సంతకాలు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు, రెండు పట్టణాల్లో సేకరించిన 50వేలకు పైగా ప్రతులను నాయుడుపేట నుంచి వాహనాలలో ర్యాలీగా నెల్లూరుకు తరలించారు. ముందుగా పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద నుంచి కోట సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల సంతకాలు చేసిన ప్రతులతో ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండ్ సెంటర్ వరకు ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్యతో పాటు నాయకులు పార్టీ జెండాలను చేతపట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సంజీవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ధనంతో నిర్మించిన 17 మెడికల్ కళాశాలల్లో 7 పూర్తి అయ్యాయని మిగిలిన పది కళాశాలలు కొంత అసంపూర్తిగా ఉన్నాయని అయితే ఈ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలను అడ్డుకునేలా కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.50 కోట్లకు పైగ ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేసి ఉన్నారన్నారు. అనంతరం సంతకాలతో ఉన్న వాహనాన్ని నెల్లూరుకు తరలించుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి, చైర్పర్సన్ కటకం దీపిక, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీలు ధనలక్ష్మి, శేఖర్‌రెడ్డి, అరుణరెడ్డి, మండల కన్వీనర్‌లు ఒట్టూరు కిషోర్‌యాదవ్, పాదర్తి హరినాథ్‌రెడ్డి, ఆర్మగం, నాగూర్‌రెడ్డి , కొండూరు ప్రభాకర్ రాజు, ప్రసాద్ నాయుడు, పాల్గొన్నారు.



## రాజకీయ కక్షతోనే మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్ రెడ్డి అన్నారు. బుధవారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కృపా లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించే కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పెనుమూరు నుండి వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భవిష్యత్తులో అందరూ కలిసి కట్టుగా పోరాటం చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాశాల పనులను నిలిపివేసి పీపీపీ(పబ్లిక్ ప్రైవేటు పార్టనర్షిప్) పద్ధతిలో కొనసాగించడానికి క్యాబినెట్ తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదని ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలని డిమాండ్ చేశారు. పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగావ్యతిరే కిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ప్రజా ఉద్యమం – కోటి సంతకాలు" సేకరణ కార్యక్రమంలో భాగంగా పలమనేరు నియోజకవర్గంలో ప్రజలను చైతన్యపరిచి వారి నుండి సేకరించిన 72వేల సంతకాల పత్రాలను పెట్టిన వాహనాన్ని పలమనేరు నియోజకవర్గ వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ కేంద్రాలయం నుండి పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ చిత్తూరు జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంకి జెండా ఊపి పంపడమైనది. మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ మన రాష్ట్రంలో విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రయత్నం. ప్రజల డబ్బుతో, ప్రజల అవసరాల కోసం నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం ఎంతటి దుర్మార్గపు ఆలోచనో..ప్రజలే ఈరోజు అవగాహన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ తప్పుడు నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొనడం ఎంతో ఆశాజనకమైన విషయం. ప్రజల ఆలోచనలకు గౌరవం ఇవ్వాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయకుండా ప్రజల కోసం నిలబెట్టాలి.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పలమనేరు నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్, పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండలముల వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## భూసార పరిరక్షణపైవిద్యార్థులకు అవగాహన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం నందు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ బాలికల విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న, ఆత్మ బిటిఎం సుకుమార్, పలమనేరు వ్యవసాయ విస్తరణాధికారి కుమార్ నాయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు మట్టి నమూనా ప్రాముఖ్యత మట్టి నమూనా ఎలా సేకరించాలో దానిని ఎలా పరిశీలించాలో విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి మంచి పోషకాలు ఉన్న మట్టి అవసరమని మట్టిలో ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుసుకోవడానికి మట్టి నమూనాలు సేకరించి పరీక్ష ద్వారా తగిన ఎరువులు వాడితే పంట దిగుబడి పెరుగుతుందని భూమి నాణ్యత కాపాడు గలుగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ ప్రశాంతి పాల్గొన్నారు.




## వీధి వ్యాపారుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** జిల్లాలో వీధి వ్యాపారుల రక్షణ ప్రభుత్వ బాధ్యతని వీధి వ్యాపారాల సంఘం జిల్లా కార్యదర్శి శివకుమార్ అన్నారు. సోమవారం 15/12/2025న తిరుపతిలో జరగనున్న వీధి వ్యాపారుల సంఘం జిల్లా సదస్సును ఉద్దేశించి బుధవారం సూళ్లూరుపేటలో వీధి వ్యాపారులతో కలిసి సదస్సు కరపత్రాలను పంపిణీ చేశారు. శివకుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో ఉన్న వేలాదిమంది వీధి వ్యాపారులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వీధి వ్యాపారుల చట్టం 2014 అనుసరించి వారికి అందవలసిన హక్కులను కూడా పొందలేకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడా కూడా టౌన్ వెండింగ్ కమిటీలు లేకుండా వీధి వ్యాపారుల రక్షణ కుంటుపడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో వీధి వ్యాపారులకు వారికున్న చట్టం అవకాశాల మీద సదస్సు నిర్వహించడం జరుగుతోందని వీధి వ్యాపారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన జిల్లాలో వేలాది మంది వీధి విక్రయదారులు రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్లపై ప్రధాన కూడళ్లలో ప్రజలకు రోజువారి సమాజానికి అవసరమైనవి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరందరి హక్కులు రక్షణ మరియు వీధి వ్యాపారుల చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతల నిబంధనలపై తిరుపతి జిల్లాలోని 6 మున్సిపాలిటీలు పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేటమరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వీధి విక్రయదారుల చట్టంపై అవగాహన సదస్సును 15.12.2025 సోమవారం ఉ.10 గంటలకు, తిరుపతి బైరాగిపట్టెడ, గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ నందు నిర్వహించబడు తుందని, ఈ సదస్సుకు జిల్లాలోని వీధివ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు, వీధి వ్యాపారి సంఘం నాయకుడు మణి, లక్ష్మి, శ్రీనివాసులు, బాలు పాల్గొన్నారు.

